వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 9, ఏప్రిల్, 2023 | 16 పేజీలు

### పదవతరగతి పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన సిపి



16లో..

### రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 33
సహర్
ఉ॥ 04 : 39



## బీజేపీ హఠావో సింగరేణి బచావో



16 లో..



మాట
మార్చిన ప్రధాని మోడీ
విభజన హామీలను విస్మరించిన
బీజేపీ ప్రభుత్వం
సింగరేణి ప్రవేటీకరణను అడ్డుకుంటాం
సంస్థ పరిరక్షణ కోసం పోరాడుతాం
సింగరేణి ప్రవేటీకరణకు
వ్యతిరేకంగా మహాధర్నా

భూపాలపల్లి, ప్రభాతవార్త
నాడు రామగుండంలో సింగరేణి సంస్థను ప్రవేటీకరణ చేయమని ప్రకటించిన ప్రధానమంత్రి మోడీ నేడు తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు బ్లాకులను బహిరంగ వేలం వేసేందుకు కుట్ర చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాధోడ్ ఆరోపించారు. సింగరేణి గనుల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మహాధర్నా కార్యక్రమం బిఆర్ఎస్ ఆద్వర్యంలో చేపట్టారు. మహాధర్నాకు సింగరేణి కార్మికులు, బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## జాతీయ స్థాయిలో ములుగు వెలుగు

- అభివృద్ధిపథంలో మందువరుసలో ములుగు
- అధికారులు, ప్రజా ప్రతినిధుల కృషితో అభివృద్ధి
- పల్లె ప్రగతితో పల్లెల అభివృద్ధి, ఉత్తమ జిల్లా అవార్డు
- రావడం ఎంతో సంతోషంగా ఉంది జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య,
- అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్,
- జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అప్పయ్య



2 లో..

ములుగు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :
జాతీయ స్థాయిలో ములుగు జిల్లా అభివృద్ధి పథంలో వెలుగులు విరజిమ్ముతుంది. పంచాయతీ పాలన, అభివృద్ధికి సంబంధించి జాతీయ స్థాయిలో ఉత్తమ జిల్లా పురస్కారం దక్కడం గర్వించదగ్గ విషయం. ఈ మేరకు కేంద్ర మంత్రిత్వ శాఖ నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తం పంచాయతీ సతత్ వికాస్ పురస్కారం ప్రకటించింది. ఈ అవార్డు ఎంపికలో పరిశుభ్రత, ఆరోగ్యం, నీటి లభ్యత, పచ్చదనం, స్వయం సమృద్ధి, మౌళిక సదుపాయాలు, సామాజిక భద్రత, సుపరిపాలన, ఉత్తమ జీవన ప్రమాణాలు లెక్కలోకి తీసుకొని అవార్డుకు ఎంపిక చేశారు.

## మూడు రాష్ట్రాల సరిహద్దుల్లో భీష్మ శంకరుని జాతర



8 లో..

- అధిక సంఖ్యలో జాతరకు భక్తుల రాక
- వసతుల లేమితో జాతర ప్రాంగణం
- ప్రభుత్వం చొరవ తీసుకొని దేవుని గుడి నిర్మించాలని భక్తుల వినతి

## ఇంటి దొంగలెవరు నాయకా?



ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్
బిఆర్ఎస్ పార్టీనేత డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్యానాయక్ తమ పార్టీ నేతలపైన చేసిన ఆరోపణలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. రెండు రోజుల క్రితం కొరివి మండలం అయ్యగారిపల్లి గ్రామంలో జరిగిన ఆత్మీయ సమ్మేళన సభలో రెడ్యాచేసిన ఆరోపణలు ఎవరిని ఉద్దేశించి అన్నారో అనే విషయం అందరికి అర్థమైనప్పటికీ మౌనంగానే కన్పిస్తున్నారు.

ఆరోపణలతోనే ఆగిపోయిన రెడ్యానాయక్
బిఆర్ఎస్‌లో ఇంటిదొంగలెవరంటూ సర్వత్రా చర్చ
లక్షలు సంపాదించిన ఆ నేతలు ఎవరో

16లో..

# జాతీయ స్థాయిలో ములుగు వెలుగు

(మొదటి పేజీ తరువాయి..)

ములుగు జిల్లా ఏర్పాటు జరిగినప్పటి నుండి అటు అధికారులు, ఇటు ప్రజా ప్రతినిధులు అహర్నిశలు ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి గ్రామాలను అభివృద్ధి చేయడంలో కృతార్థులయా ్యరు. ఓ వైపు జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య, మరోవైపు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ ్వర్‌ల ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు చేసిన సేవలను కేంద్రం గుర్తించి జాతీయ స్థాయిలో ములుగు జిల్లా ను ఉత్తమ జిల్లా పురస్కారం అవార్డుకు ఎంపిక చేయడం హర్శించదగ్గ విషయం. ఉత్తమ అవార్డుకు ఎంపికైనందుకు ఈ నెల 17 న రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ చేతుల మీదుగా రూ. 3 కోట్ల నగదు పురస్కారం అందుకోనున్నారు. ఈ పురస్కారం జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, జడ్పీ చైర్మన్, డిపీఓ, సీఈఓలు దేశ రాజధాని ఢిల్లీలో తీసుకుంటారు. జాతీయ అవార్డు రావడంలో ప్రధానంగా జిల్లాలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె ప్రగతిని జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య పకడ్బందీగా అమలు చేయడం, అటు అధికారులను, ఇటు ప్రజా ప్రతినిధులను ప్రోత్సహించడంతో అభివృద్ధిలో ముందుంది. ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా గతంలో అన్ని రకాలుగా వెనుకబడి ఉండగా, తెలంగాణ రాష్ట్రం వచ్చాక నిధుల రాకతో మౌళిక వసతుల కల్పనకు ప్రజాప్రతినిధుల చొరవతో అధికారులు ఎంతగానో కృషి చేశారు. ములుగు జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య తాను పదవీ బాధ్యతలు చేపట్టిన నుండి అలుపెరుగక రేయింబవళ్లు కష్టపడి ప్రభుత్వం నుండి వచ్చే నిధులను సక్రమంగా వినియోగం అయ్యేలా కృషి చేశారు. నిత్యం జిల్లా కేంద్రంలోనే స్థానికంగా ఉంటూ, ములుగు జిల్లా పరిధిలోని అన్ని మండలాలలో పర్యటిస్తూ పల్లె ప్రగతిని పక్కాగా అమలు చేశారు. జిల్లా స్థాయి, మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులతో నిత్యం సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధికి వచ్చిన నిధులను వినియోగం చేయడం, పనులు నిర్ణీత గడువులో నాణ్యతాయుతంగా పూర్తిచేయడం జరిగింది. అలాగే ములుగు జడ్పీ చైర్‌పర్సన్ సైతం స్థాయి సంఘం సమావేశాల్లో అభివృద్ధిపై అధికారులను, ప్రజాప్రతినిధులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడంతో వెనుకబడిన ములుగు ప్రగతిబాటలో ముందుకు పోతుందనడానికి ఇదే తార్కాణంగా చెప్పవచ్చు. పల్లె ప్రగతిలో హరితహారం, డంపింగ్ యార్డు, డ్రైనేజీ, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, శుభ్రత, పరిశుభ్రత, అంతర్గత రోడ్లు, తడిచెత్త పొడిచెత్తను ప్రజలు ఇళ్లలో వేర్వేరుగా డస్ట్ బిన్‌లలో వేసి, ప్రతి రోజు ఉదయం ట్రాక్టర్ రావడంతో బాధ్యతగా అందులో వేయడం జరుగుతుంది. అలాగే జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య పర్యవేక్షణలో డిఎల్‌పీఓ దేవరాజు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులను సమన్వయం చేసుకుంటూ నిధుల కొరతను అధిగమించుకుంటూ అభివృద్ధి చేయడం హర్శించదగ్గ విషయం. అలాగే జిల్లాలో డిఎంఅండ్‌హెచ్‌ఓ ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వ్యాధుల నియంత్రణలో కృషి చేయడం జరిగింది. ములుగు జిల్లాలో ప్రతి రెండేళ్లకొకసారి అసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరను జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో డిఎంఅండ్‌హెచ్‌ఓ, డిపీఓలతో పాటు రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్‌లతో పాటు వివిధ శాఖలు సమన్వయంతో నిర్వహించడం జరిగింది. సుమారు కోటి మంది భక్తులు వచ్చే జాతరను నిర్వహించడం, వారికి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవడం, పరిసరాలను పరిశుభ్రతను పాటించడం, గ్రామాలలో పారిశుద్ధ చర్యలు చేపట్టడం వంటి మొత్తం 9 అంశాలను పరిగణలోకి తీసుకొని అవార్డు ఇవ్వడం జరిగింది. జాతీయ స్థాయిలో ములుగు జిల్లా ఉత్తమ జిల్లా పురస్కారం అవార్డుకు ఎంపిక కావడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాగా జాతీయ స్థాయిలో ఉత్తమ పురస్కారం అవార్డు రావడంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పారిశుధ్య సిబ ్బంది, ఎంపీఓల కషి ఫలితంగానే ఈ అవార్డు వచ్చినట్లు పలువురు పేర్కొంటున్నారు.







# ఇంటి దొంగలెవరు నాయకా?

(మొదటి పేజీ తరువాయి..)

బిఆర్ఎస్‌లోనే ఇంటిదొంగలు ఉన్నారు. ఉన్నోళ్లు ఉండక బిఆర్ఎస్ పార్టీ పేరుచెప్పుకుని లక్షలు సంపాదించుకున్నారని, ఈ ఇంటిదొంగలు, పార్టీపేరుతో దండుకున్న వారు రేపు వచ్చెఎన్నికల్లో నన్ను ఓడించాలని ప్రయత్నం చేస్తున్నారని వీరిపట్ల కార్యకర్తలు తస్మాత్‌జాగ్రత్తగా ఉండాలని కోరాడు. ఆరోపణలు చేసిన రెడ్యా అసలు ఇంటిదొంగలు ఎవరో చెప్పెధైర్యం చెయ్యలేదు. ఈ ఆత్మీయసమ్మేళనం సభలో మహబూబాబాద్ ఎంపీ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్యానాయక్ కూతురైన మాలోత్ కవిత సమక్షంలోనే ఈ ఆరోపణలు చేశాడు రెడ్యానాయక్.

ఒక విదంగా బిఆర్ఎస్ పార్టీ పేరు చెప్పుకుని కొందరు లక్షలు అక్రమంగా సంపాదించడం ఆడబ్బుతోనే తిరిగి నన్నే ఓడించే ప్రయత్నం చేస్తున్నారని చేసిన వ్యాఖలు ఎవరిని టార్గెట్ చేసి ఆరోపించినప్పటికి బిఆర్ఎస్‌లోని నాయకులు అవినీతికి పాల్పడుతున్నారనే సత్యాన్ని అంగీకరించినట్లుగానే బావించాల్సి ఉంటుంది. అవినీతికి పాల్పడి లక్షలు సంపాదించిన బిఆర్ఎస్ నేతలు ఎవరు ఒకవేళ్ల ఉంటే ఎందుకు వారి పేర్లను బైటపెట్టలేదు చల్లకు వచ్చి ఎందుకు ముంత దాయటం వచ్చిందే చల్లకోసం అట్లనే బిఆర్ఎస్‌లో లక్షలు సంపాదించిన విషయాన్ని బహిరంగంగానే సమావేశంలోనే వారి పేర్లను చెప్పకపోవడానికి కారణాలు ఏమిటి. బాద్యత గల ప్రజాప్రతినిధి ఆపై అపారమైన రాజకీయ పరిజ్ఞానం కెసిఆర్, కెటిఆర్ దగ్గర మంచి పరపతి ఉన్ననేత ఇంత బలమైన నాయకుడైన రెడ్యా పార్టీ లో ఉంటూ పార్టీ పేరుతో లక్షలు గడించిన వారిపేర్లు ఎందుకు వెల్లడించలేదు అనే అంశంపైనే సర్వత్రా చర్చసాగుతున్నది. బిఆర్ఎస్‌లో ఉన్న ఇంటి దొంగలు ఎవరు అలాంటి వారిని ఎందుకు పార్టీ మోస్తున్నది .పార్టీకి నష్టం తెస్తున్నవారిని ఎందుకు బహిష్కరించలేక పోతున్నారు.ఇంటిదొంగలు ఉన్నారు అన్నారు వాళ్లువ్వరు ఒక వేళ్ల ఉంటే ఎందుకు పేర్లను ప్రకకటించే సహాసం చెయ్యలేక పోరోక్షంగా అన్నారా..పోని నిన్ను ఓడించే ప్రయత్నం చేస్తున్నవారు ఎవ్వరు కనీసం వారి వివరాలైన కార్యకర్తలకు చెప్పారా..మొత్తంగా రెడ్యాచేసిన కామెంట్స్ మాత్రం డోర్నకల్ నియోజకవర్గంలో ప్రకంపనలు లేపాయి.ఇంత బహిరంగంగానే బిఆర్ఎస్‌లో ఇంటిదొంగలు ఉన్నారని ,బిఆర్ఎస్ పార్టీ పేరుచెప్పుకుని లక్షలు సంపాదిస్తున్నారని వచ్చె ఎన్నికల్లో తనను ఓడించే ప్రయత్నం చేస్తున్నారని తన పార్టీనేతలపైననే అరోపణలు చెయ్యడం చూస్తుంటే డోర్నకల్ నియోజకవర్గంలో అంతర్గత పోరు ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.అయితే చివరగా ఈ సభలో యంపి పాల్గొని మాట్లాడినప్పటికి రెడ్యాచేసిన అరోపణలపై ఎలాంటి వ్యాఖలు చెయ్యలేదు .చివరికి అత్మీయ సభలకు వచ్చిన ప్రజాప్రతినిదులు మండలంలోని కార్యకర్తలు రెడ్యాకు అనుకూలంగానే మాట్లాడారు.అయితే ఇంటిదొంగలు లక్షలు సంపాదించుకున్న నేతలు రెడ్యాను ఓడించే ప్రయత్నం చేస్తున్న వారి వివరాలను రెడ్యా అయినా బహిర్గంతచెయ్యాలి లేదంటే పార్టీనేతలైనా ప్రకటించాల్సి ఉంటుంది.లేకుంటే ఇట్లనే పరోక్షఅంతర్గత అరోపణలు ఇలానే సాగుతాయా లేదంటే అనేతల పేర్లుబయటకు వస్తాయోలేదో చూడాలి.

# దళితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

## -ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 8ః

దళితుల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని మహీంద్రా షోరూం నందు మణుగూరు మండలం పగిడేరు గ్రామానికి చెందిన కర్నే మురళి అనే లబ్ధిదారుడికి రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధువు ద్వారా మంజూరు అయిన మహీంద్రా ఎక్స్‌యూవీ 300 వాహనాన్ని ప్రారంభించి మాట్లాడారు. దళితులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధువు పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. నిరుపేద దళిత కుటుంబంలో వెలుగులు నింపడమే ప్రభుత్వ సంకల్పం అన్నారు. ఈ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్న సీఎం కేసీఆర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



# నేడు రాంజీగోండ్ 166వ వర్ధంతి

## ఆదివాసీలు ఘనంగా నిర్వహించుకోవాలి



కొత్తగూడ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

ఆదివాసి తొలి పోరాట యోధుడు భారత దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాసిన గోండ్ బొబ్బిలి పులి మర్చకోలా రాంజీగోడ్ 166వ వర్ధంతి ఆదివాసీలు ఘనంగా నిర్వహించి ఆదివాసీ వీర యోదునికి ఘన నివాళి అర్పించి ఆదివాసీ పోరాట వీరుల ఆశయాలను కొనసాగించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి పిలుపునిచ్చారు. ఆదివారం మహబాబాబాద్ జిల్లా కొత్తగూడలో రాంజీగోండ్ వర్ధంతి కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో మండలంలోని ఉద్యమ నాయకుల సంఘాలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంఘం మాజీ అధ్యక్షుడు సువర్ణపాక బాబీ, అల్లూరి రాజు, సిద్దబోయిన లక్ష్మీనారాయణ, బీరబోయిన సమ్మయ్య, జీవన్, మునేష్, పవన్‌లు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 8ః

మణుగూరు మండలం చిక్కుడుగుంట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మునిగెల తిరుపతయ్య(55) శనివారం గుండెపోటుతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న వెంటనే ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మృతదేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వనమా నివాసంలో మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలకు తేనీటి విందు

పాల్వంచ, ఏప్రిల్ 8 – ప్రభాతవార్త:

పాత పాల్వంచలోని ఎమ్మెలేనయ నివాసంలో మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా వారికి తేనీటి విందును ఏర్పాటు చేశారు. రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, రాజ్యసభ సభ్యులు రవిచంద్ర, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఎమ్మెల్యే హరిప్రియ నాయక్,కందాల ఉపేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధుసూధన్ రావు, ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్, ఖమ్మం జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, డీసీఎంఎస్ చైర్మన్ కూరాకుల నాగభూషనం, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరనరావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సుడా చైర్మన్ విజయబాబు, ఖమ్మం మేయర్ నీరజ, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, డీవీ వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# కరెంట్ షాక్‌తో మహిళ మృతి

**టేకుమట్ల, ఏప్రిల్ 08, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని ద్వారకపేట గ్రామానికి చెందిన సల్పాల సంధ్య (34) కరెంట్ షాక్‌తో మృతి చెందినట్లు కటుంబ సభ్యులు పోలీసులు శనివారం తెలిపారు. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సల్పాల సంధ్య (34) శుక్రవారం రాత్రి సుమారు 8గంటల సమయంలో బాత్రూరూంలో స్నానం చేసిన తర్వాత టవల్ ఇనుప వైరు దంన్‌డెం పై ఆరవేస్తుండగా అట్టి ఇనుప వైరు కరెంటు ఇన్సులేషన్ వైరు ఫెయిల్ అయి తగిలి



ఉండగా ప్రమాదవాశాత్తు కరెంట్ షాక్ వచ్చిందని, అది గమనించిన తన భర్త రమేష్ చికిత్స నిమిత్తం చిట్యాల గవర్నమెంట్ ఆసుపత్రి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్య టేకుమట్లలో చనిపోయిందని, మృతురాలి భర్త రమేష్ పిర్యాదు మేరకు కేసు దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై చల్లారాజు తెలిపారు. కాగా మృతురాలికి ఒక పాప 9 సంవత్సరాలు, బాబు ఐదు సంవత్సరాలు గలవారు ఉన్నారని, సంధ్య మరణంతో ద్వారకపేట గ్రామంలో విషాదఛయాలు అలుముకున్నాయి.

# పుట్టిన ఊరికి సేవ చేయడం అదృష్టం

**-సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్**

**ములుగు రూరల్ ప్రభాతవార్త:**

మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో కామ్రేడ్ ఎం.డీ.సర్వర్ స్మారకస్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల పీడిత ప్రజల విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసిన కామ్రేడ్ సర్వర్ 36వ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు, సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్వర్ జ్ఞాపకార్ధంగా కైలాస(స్వర్గ)రథం రామచంద్రాపురం గ్రామపంచాయతీకి అందజేశారు. పేద రైతుల జీవితాలలో వెలుగు నింపడం కోసం కృషి చేసి, పేదరికం నిర్మూలన, సమానత్వం కోసం ప్రాణ త్యాగం చేసిన సర్వర్ జీవితం ఎందరికో ఆదర్శంగా నిలుస్తుందని, పుట్టిన ఊరి కోసం సేవ చేయడం అదృష్టమని, ఈ ప్రాంతం కోసం ఎంత చేసిన తక్కువేనని, మా గ్రామం రుణం తీర్చుకోలేనిదని తస్లీమా అన్నారు. అనంతరం గ్రామస్థుల ఆధ్వర్యంలో గ్రామపంచాయితీకి కైలాస రథం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హట్కర్ కల్పన రూప్సింగ్, ఎంపీటీసీ భూక్యా అమృత భాయ్, ఉప సర్పంచ్



వేములపల్లి అశోక్, గ్రామ కార్యదర్శి కోటేశ్వర్, గ్రామపెద్దలు దొంతి రాంరెడ్డి, దొంతి ప్రతాప్‌రెడ్డి, రాజమౌళి, బేతి రాజిరెడ్డి, గుజ్జుల లక్ష్మారెడ్డి, ఎంసిపిఐయు జిల్లా నాయకులు, కుటుంబ సభ్యులు, సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కిసాన్ సెల్ అధ్యక్షుడికి దొంతి పరామర్శ

చెన్నారావుపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

కాంగ్రెస్ అనుబంధ మండల అధ్యక్షులు మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన సంపత్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శనివారం పరామర్శించారు. కిసాన్ సెల్ అధ్యక్షుడు స్వల్పంగా అనారోగ్యానికి గురయ్యారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని సంపత్‌రెడ్డిని పరామర్శించి ఆయన ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలివెంకటరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఒర్సు తిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల అధ్యక్షుడు నన్నెబోయిన నరేష్, కార్యనిర్వాహక అధ్యక్షుడు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అమిరోద్దిన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

**కుటుంబానికి బియ్యం పంపిణి..**

మండలంలోని అక్కల్‌యెడ గ్రామ శివారు కట్టయ్యపల్లిలో మృతురాలి కుటుంబానికి



కాంగ్రెస్ నాయకులు బియ్యం పంపిణి చేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు దెడ్డె శోభన్ తల్లి సుగుణ ఇటీవలె అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పులుచేరు రాజేందర్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తూటి రమేష్, బానోతు శ్రీను, వెంకన్న, కర్ణాకర్‌రెడ్డి,మధు, మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాల ఆకస్మిక తనిఖీ



**నల్లబెల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

పదో తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాలను నర్సంపేట ఏసీపీ సంపత్‌రావు శనివారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. మండల కేంద్రం లోని ప్రభుత్వ సెకండరీ పాఠశాల, ప్రాథమిక పాఠశాలతో పాటు రుద్రగూడెం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలోని పరీక్షా నిర్వాహణను ఆయన పరిశీలించారు. అనంతరం పరీక్షా కేంద్రాల నిర్వాహణకు సంబందించిన తగు సూచనలను ఆయన చేశారు. పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా విద్యార్థులు ఒత్తిళ్లకు లోను కాకుండా వ్రాయాలని మాస్క్ కాపింగ్‌కు పాల్పడిన, పరీక్షా కేంద్రాల చుట్టు అనవసరంగా వ్యక్తులు తిరిగినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటానమి ఆయన పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టు సుమారు వంద మీటర్ల దూరం 144 సెక్షన్ కొనసాగుతుందని ఈ విషయాన్ని మండల ప్రజలు గమణించాలని ఆయన సూచించారు. వీరి వెంట గ్రామీణ సీఐ సూర్యప్రసాద్, స్థానిక ఎస్ఐ సురేష్‌నాయక్‌లు ఉన్నారు.

## కేంద్రంపై పోరుకు సిద్ధం కావాలి

**చెన్నారావుపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



నిత్యవసర సరుకుల ధరలు పెంచి సామాన్యులను ఇబ్బంది పాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై పోరాడేందుకు ప్రజలు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య అన్నారు. మండలంలోని లింగగిరి గ్రామంలో గుడిసెవాసులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ కేంద్రం కార్పొరేట్ సంస్థలకు అండగా నిలుస్తుందన్నారు. అంతే తప్పా సామాన్య ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదన్నారు. కార్మిక చట్టాలను తుంగలో తొక్కారన్నారు. అంతేగాక ఉపాధి ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వం మరోసారి ప్రజలను మోసం చేసేందుకు సిద్దంగా ఉందన్నారు. ఈ క్రమంలో ప్రజలు చైతన్యవంతమై తగిన గుణపాఠం చెప్పేందుకు ఏకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నమిండ్ల స్వామి, మండల కమిటీ సభ్యులు పరికి మధూకర్, యాకయ్య, పోగుల అశోక్, పసునూటి స్వామి, అలువేలు, కట్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

కన్నాయిగూడెం వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. దేవాదుల, లక్ష్మీపురం గ్రామాలకు చెందిన నాగమణి రూ.22,500, సుమ రూ.15,500 చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, మైనార్టీ ఉప అధ్యక్షులు ఎస్‌కే.మహీముద్, యూత్ మండల అధ్యక్షులు బోట నాగేష్, మైనార్టీ మండల అధ్యక్షులు ఎస్‌కే.యాకుబ్‌పాషా, జిల్లా నాయకులు, ఎస్‌కే.సర్వర్, మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తోటి కోడళ్ల మధ్య ఘర్షణ ఒకరు మృతి

**నెక్కొండ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



ఒకే కుటుంబానికి చెందిన తోటి కోడళ్ళ మధ్య ఘర్షణ నెలకొని ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని పత్తిపాక గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన తాళ్ల లచ్చమ్మ, తాళ్ల కలమ్మ అనే తోటి కోడళ్ల మధ్య తగాదాలు రావడంతో కలమ్మను లచ్చమ్మ కర్రతో కొట్టగా రక్తస్రావం జరగగా హాస్పిటల్‌కు తరళిపంచే లోపు కలమ్మ మృతిచెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. మృతురాలి కుమారుడు రాములు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మోడీ బహిరంగ సభకు తరలివెళ్లిన నర్సంపేట బిజెపి పార్టీ శ్రేణులు

**నర్సంపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాలు జాతికి అంకితం చేయడానికి తెలంగాణకు విచ్చేస్తు న్న సందర్భంగా సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభకు నర్సంపేట మండల బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల ప్రధాన కార్యదర్శులు ముత్తినేని వెంకటేశ్వర్లు, కట్కూరి దామోదర్ రెడ్డి, ఓబిసి డివిజన్ కో ఆర్డినేటర్ మండ కార్తీక్ గౌడ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గోలి యుగెందర్, శక్తి కేంద్రం ఇంఛార్జ్ బండారు సాంబయ్య, బూత్ అధ్యక్షులు మొట్టు కుమారస్వామి, పెండ్యాల విజయ్, పోతురాజు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబాన్ని పరామర్శించిన కౌన్సిలర్

నర్సంపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

పట్టణంలోని 24వ వార్డుకు చెందిన గొల్ల సతీష్‌కుమార్ నివాసం ఉంటున్నటువంటి గురికావడం జరిగింది. ఆ ఇంటిలో నగదు 1,60,000 అలాగే లాప్టాప్, టీవీ, సర్టిఫికేట్స్ పుస్తకాలు కాలిపోవడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న 24వ వార్డు కౌన్సిలర్ దార్ల రమాదేవి ఆ ఇల్లును సందర్శించి వారికి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెరుమాండ్ల రవి, పట్టణ టిఆర్ఎస్‌కేవి అధ్యక్షులు కొల్లూరు లక్ష్మీనారాయణ, పడిశాల స్వామి, యూత్ అధ్యక్షులు బొల్లెపెల్లి కమల్‌కుమార్, మహిళా అధ్యక్షురాలు జూపాక సుజాత, కార్యక్రమంలో వార్డులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కాటారం వార్త

## విభజన హామీలను తుంగలో తొక్కి తెలంగాణకు తీరని అన్యాయం చేసిన మోడీ

**- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేంద్రకుమార్**

*జూలూరుపాడు, ఏప్రిల్ 8 - ప్రభాతవార్త:*



విభజన హామీలను తుంగలో తొక్కి మోడీ తెలంగాణకు తీరని అన్యాయం చేశారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేంద్రకుమార్ అన్నారు. తెలంగాణపై మోడీది సవతి తల్లి ప్రేమ సరికాదని, జూలూరుపాడు మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వదనద మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి వచ్చే నైతిక హక్కు మోడీకి లేదని అన్నారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, రైల్వే కోచ్ ప్రాజెక్టులకు జాతీయ హోదా, గిరిజన యూనివర్సిటి, తెలంగాణకు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఎస్కే నాగుల మీరా, ఎల్లంకి మధు, చింతా స్వరాజ్‌రావు, గార్లపాటి వీరభద్రం, చాంద్‌పాషా, గుండెపిన్ని మధు, తాతా నరసింహారావు, కొండ వీరయ్య, నిమ్మటూరి లచ్చయ్య, గార్లపాటి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పూసుగూడెంలో ఉపాధి పనుల వద్ద కూలీల సమస్యలు తెలుసుకున్న దారబోయిన

*ములకలపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :*



ములకలపల్లి మండలం పూసుగూడెంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కోండ్రు భాస్కర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ యువనేత దారబోయిన రమేష్ శనివారం ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్యాస్ సిలిండర్ ధరలు అధికంగా ఉన్నాయని, పోడు భూములకు పట్టాలు ఇవ్వకపోవడంతో పాటు ఫారెస్టు అధికారులు దౌర్జన్యంగా లాక్కుంటున్నారని, పేదరైతులకు 30 కుంటల రోడ్డు పక్కన భూమి ప్రకృతివనం కోసం లాక్కున్నారని ఆయన దృష్టికి తీసుకురావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మీ సమస్యలు పరిష్కారమవుతాయని వారికి ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోండ్రు భాస్కర్, కుంజా వెంకట్, సున్నం శ్రీను, దుబ్బ మల్లప్ప, షేర్ కృష్ణ, రామిశెట్టి కరుణ, సడియం శోభ, తాటిపల్లి పద్మ, మద్దోజి కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మేరీమాతను దర్శించుకున్న పాలకుర్తి

*ములకలపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :*



విజయవాడ గుణదల దగ్గర మేరీమాతను ములకలపల్లి మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాలకుర్తి రవి శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మేరీమాతకు ప్రత్యేక ప్రార్ధనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. గుడ్‌ఫ్రైడే సందర్భంగా ఈ ప్రార్ధనలు చేసినట్లు ఆయన తెలిపారు.

# అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి శ్రీకారం

**గ్రామస్థుల హర్షం..రూ.10లక్షల వ్యయంతో నిర్మాణం**

**ఇప్పటికే పోచమ్మ తల్లి గుడి నిర్మాణం**

**గ్రామంపై మమకారంతో అభివృద్ధి పనుల్లో ముందంజ..**

*చిట్యాల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త*






మండలంలోని కైలాపూర్ గ్రామంలో సర్పంచ్ చింతల శ్వేత-సుమన్ అభివృద్ధి పనుల్లో ముందంజలో నిలుస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు తన సొంత ఖర్చులతో అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టి తన భక్తి భావాన్ని పులకరింపజేస్తున్నారు. గ్రామస్థులు అందరికీ ఉపయోగపడే విధంగా గ్రామస్థులకు ఇచ్చిన హామీ మేరకు గుడి నిర్మాణాన్ని పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తెచ్చారు. అంతటితో ఆగకుండా తన బాధ్యతను మరింత పెంచుకొని రూ.10లక్షల అంచనా వ్యయంతో హనుమాన్ దేవాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టడంతో గ్రామస్థులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే బేస్మెంట్‌తో పాటు ఆలయ నిర్మాణం ఫిల్లర్లను సైతం పూర్తి చేసుకుంది. ఆలయ నిర్మాణంతో పాటు దాని సమీపంలో పంచాయతీ నూతన భవన నిర్మాణాన్ని చేపట్టారు. మండలానికి మంజూరైన నూతన పంచాయతీ భవన నిర్మాణాలలో కైలాపూర్ భవనం నిర్మాణం



పనుల్లో ముందు వరుసలో నిలిచింది. అలాగే ప్రభుత్వం చేపట్టిన స్మశాన వాటిక, క్రీడాస్థలం ఏర్పాటు, డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనాన్ని సుందరంగా ఏర్పాటు చేసి గ్రామంలో ఆహ్లాదకర వాతవరణాన్ని కల్పించారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలపడం జరుగుతుందని సర్పంచ్ చింత శ్వేత-సుమన్ 'ప్రభాతవార్త'తో తెలిపారు. సర్పంచ్ చేపట్టిన అభివృద్ధి పనులకు అటు అధికారులతో పాటు, గ్రామస్థులు సర్పంచ్‌పై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

# బొగ్గుగనుల ప్రైవేటీకరణను కాంగ్రెస్ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నాం

**- బీఆర్ఎస్ నాయకులు హైవే రోడ్డు దిగ్బంధంతో ధర్నాలు చేయడం దుష్ట చర్య**

**- టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ**

**- బీఆర్ఎస్ నాయకులందరిపై కేసులు నమోదు చేయాలి**

*కొత్తగూడెం, ఏప్రిల్ 8 - ప్రభాతవార్త:*



సింగరేణి బొగ్గుగనులను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను తాము తీవ్రంగా ఖండిస్తున్నాయని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రైవేటీకరణ, బొగ్గుగనులను అమ్ముకోవడం కీలక పాత్ర బీజేపీ, బీఆర్ఎస్‌లు కలిసి ఆడుతున్న డ్రామా అని, సింగరేణి సంస్థ అభివృద్ధి బాటలో నడిచింది మరలా పూర్వ వైభవం సింగరేణికి కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. అధికారంలో ఉంటే ఏ విధంగా అయినా చేయవచ్చా అని ప్రశ్నించారు. ప్రైవేటీకరణ అనేది కపట ప్రేమతో నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి, ఎమ్మెల్సీలు, అధికార మదంతో జాతీయ రహదారిపై రోడ్డు దిగ్బంధం చేసునతన్న ధర్నా ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. ధర్నాలు చేస్తే మీరు మీ కనుసన్నల్లో నడిచే మీ పోలీసు యంత్రాంగంతో దౌర్జన్యంగా కేసులు పెట్టి లాకప్‌లో వేస్తారని, ఇప్పుడు జాతీయ రహదారిపై మీరు చేస్తున్న ధర్నాకు పోలీస్ యంత్రాంగం ఎలా పర్మీషన్ ఇస్తారని అడిగారు. సీనియర్ నాయకులు రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, సకినాల వెంకటేశ్వర్లు, జలీల్, నూకల రంగారావు, పల్లపు వెంకటేశ్వర్లు, మనోహర్‌లు పాల్గొన్నారు.

# పేపర్ లీకేజీపై మహాధీక్షను విజయవంతం చేయండి

**-డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్మూరి శ్రీకాంత్**

*కాటారం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త*

టిఎసపిఎస్సీసి పేపర్ లీక్‌పై న్యాయ విచారణ కోరుతూ చేపడుతున్న మహాధీక్షను విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్మూరి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ..డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో టిఎస్సీపిఎస్సీ పేపర్ లీక్‌పై సమగ్ర న్యాయ విచారణ చేయాలని కోరుతూ ఈనెల 11న చేస్తున్న మహాధీక్షను విజయవంతం చేయాలని కోరారు. టిఎస్సీపిఎస్సీ బాధ్యతరాహిత్యం వల్లే పేపర్ లీకేజీల కారణం ప్రశ్నపత్రం లీకేజీ కావడం జరిగిందన్నారు. టిఎస్సీపిఎస్సీ బాధ్యత వహిస్తున్న ఛైర్మన్ సభ్యులు కార్యదర్శి పూర్తి బాధ్యత వహించాలని, రహస్య విభాగంలోకి ఇతర సెక్షన్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఎలా ప్రవేశించారని ప్రశ్నించారో చెప్పాలని డిమాండ్ చేశారు. యూజర్ ఐడి, పాస్‌వర్డ్ వారి చేతికి ఎలా వచ్చాయని ప్రశ్నించారు. నిరుద్యోగులు హాస్టల్లో ఉంటూ కోచింగ్ సెంటర్‌లకు లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ నానా ఇబ్బందులు పడుతూ నిరుద్యోగులు పరీక్షలు రాస్తే ఇలాంటి



ఘటన నిరుద్యోగులకు నష్టదాయకమని, ఇకనైనా ప్రభుత్వం కఠినమైన చర్య తీసుకొని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరుగకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. పేపర్ లీకేజీలకు పాల్పడిన ఎనిమిది మంది రిమాండ్ వరకు సరి పెట్టుకోకుండా వారిపై సరిగ్గా విచారణ జరిపి కఠినమైన చర్యలు తీసుకోవాలని, అలాగే ఛైర్మన్, సభ్యులు, సెక్రటరీలు వెంటనే రాజీనామా చేయాలని, పేపర్ లీక్‌పై సమగ్ర విచారణ జరుపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిరుద్యోగ యువత మహాధీక్షను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

# రామప్పలో ఘనంగా వారసత్వ ఉత్సవాలు

**-తెలంగాణ సంస్కృతి ఉట్టిపేడ కార్యక్రమాలు**

**- ఏర్పాట్లు చేస్తున్న అధికారులు**

**- అధికారులకు దిశా నిర్దేశం చేసిన మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి**

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని(ఏప్రిల్ -18)ని పురస్కరించుకొని రూపొందించిన వాల్ పోస్టర్‌ను రాష్ట్ర మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్‌లు, ఎంపి పసునూరి దయాకర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, శంకర్‌నాయక్,, వరంగల్ మహానగర మేయర్ గుండు సుధారాణి, ములు, భూపాలపల్లి కలెక్టర్లు ఇలా త్రిపాఠి, భవేష్ మిశ్రాలతో కలిసి హనుమకొండలోని హరిత హోటల్‌లో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, కాకతీయుల కాలంలో క్రీస్తు శకం 1213 నిర్మించిన రామప్ప దేవాలయానికి



ప్రపంచ వారసత్వ (జులై-25, 2021) హోదా దక్కింది. చైనాలోని పూజాలో నిర్వహిస్తున్న యునెస్కో హెరిటేజ్ కమిటీ సమావేశాలలో ప్రపంచ వ్యాప్తంగా 21 దేశాల ప్రతినిధులు, ఓటింగ్ ప్రక్రియలో పాలుపంచుకున్నారు. 17 దేశాల వారు రామప్పకు అనుకూలంగా ఓటు వేశారు. ప్రపంచ వ్యాప్తంగా 255 కట్టడాలు యునెస్కో వారసత్వ హోదా గుర్తింపు కోసం పోటీపడ్డాయి. రమప్ప కట్టడం యునెస్కో జాబితాలో చోటు సంపాదించుకోవడం భారతీయులందరికీ గర్వకారణం. యునెస్కో రామప్పకు వారసత్వ హోదా ఇవ్వడం ద్వారా ఎనిమిది వందల సంవత్సరాల నాటి రామప్ప దేవాలయానికి తగిన గుర్తింపు లభించింది. ఇసుకపై ఆలయాన్ని నిర్మించడం నీటిలో తెలియాడే ఇటుకలతో గోపురాన్ని నిర్మించడం ఆలయ నిర్మాణానికి వాడిన రాతి నేటికి రంగును కోల్పోకుండా ఉండడం రామప్ప ప్రత్యేకతలు రామప్పగుడి ఆలయ నిర్మాణంలోని చిత్ర కౌశలం, శిల్ప నైపుణ్యం వర్ణించనలవికాదని అన్నారు. కాగా ఈ వేడుకలలో ప్రముఖ సంగీత దర్శకుడు ఎన్ఎస్ తమన్, ప్రముఖ డ్రమ్స్ వాయిద్య కారుడు శివమణి సింగర్ కార్తిక్, ఫ్లూటిస్ట్ నవీన్‌తో పాటు 300 మంది కళాకారులు తమ ప్రదర్శనలతో పర్యాటకులకు ఆకట్టుకునేలా అద్భుతమైన సంగీవ శిభవరిని ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేసుకున్నామన్నారు. అలాగే ఇటీవల బాగా ప్రజాదరణ పొందిన బలగం సినిమా ప్రదర్శనపై కూడా ఆలోచన చేస్తున్నట్లు మంత్రులు తెలిపారు.

# ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసిన విద్యుత్ అధికారులకు సన్మానం

*సంగెం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :*

ఆరుగాలం రేయింబవళ్లు కష్టపడి సమాజానికి పట్టెడన్నం పెట్టే రైతన్నకు కరెంటు కష్టాలు వస్తే ఎంతనరకం అనుభవించాలో ఆ వెతలు రైతన్నలకే తెలుసు. వివరాల్లోకి వెళ్లితే సంగెం మండలం తీగరాజుపల్లి గ్రామశివారులోని దస్రూతండావద్దగల 100కెవి కెపాసిటి గల ట్రాన్స్ ఫార్మర్ ఉండగా దీని కెపాసిటి 40మోటార్ల సామర్థ్యం కలదు. అందుకు భిన్నంగా 20మోటార్లు అదనంగా తోడు కావడంతో 60మోటార్లతో లోడ్‌పడడంతో ట్రాన్స్ ఫార్మర్, మోటార్లు గత రెండుసంవత్సరాల నుంచి కాలిపోతుండడంతో రైతులు నరకయాతన పడ్డారు. రైతులు అధికారపార్టీ నాయకుల వదనదకు వెళ్లకుండా నేరుగా మండలపరిధిలోని కాపుల కనపర్తికి సబ్‌డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ వి. నర్సింహారావు, అసిస్టెంట్ ఇంజనీర్ పి. తిరుపతిరెడ్డి వద్దకు వెళ్లి వారి బాధను చెప్పుకోగా మరొక ట్రాన్స్‌పార్మర్ కావాలని అడిగిందే తడవుగా తక్షణమే అధికారులు స్పందించి వారం రోజుల లోపే రూ.6లక్షల వ్యయంతో కూడిన 63కేవీఎ కెపాసిటి గల ట్రాన్స్ ఫార్మర్ మంజూరు చేసి త్వరితగతిన



పనులు పూర్తి చేశారు. ఈసందర్భంగా ట్రాన్స్ ఫార్మర్‌ను ఏఈ తిరుపతిరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎఈతోపాటు విద్యుత్ సిబ్బందిని రైతులు శాలువాలతో సత్కరించారు. అనంతరం ఏఈ మాట్లాడుతూ రైతుల శ్రేయస్సుకోసమే విద్యుత్ అధికారులు పాటుపడుతారని, రైతులకు కరెంటు ఇబ్బందులు కలుగవద్దనే సిబ్బంది అందుబాటులో ఉంటారని, ఎక్కడ ట్రాన్స్‌ఫార్మర్ ఇబ్బంది ఉన్నా తక్షణమే స్పందించి విద్యుత్ పునరుద్దరిస్తారని రైతులను ఆదుకోవడమే విద్యుత్‌అధికారుల కర్తవ్యమన్నారు. ట్రాన్స్ ఫార్మర్లపై ఓవర్‌లోడ్ పడకుండా మోటార్లకు కెపాసిటర్లకు భిగించుకోవాలని, ఆటోమెటిక్ స్టార్టర్లు ఎట్టిపరిస్థితుల్లో భిగించవద్దని వీటితో ఒకేసారి లోడ్‌పడి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయని, దీంతో రైతులు పంటనష్టం వాటిల్లే ప్రమాదం ఉంటుందని, అదనంగా మోటార్లు నడిపించుకుంటున్న రైతులు రూ.5,250 మీసేవా ద్వారా డీడీ కట్టుకోకవాలని, లేనియెడల మోటర్లను తొలగించబడుతాయని, వీటిపైన ఫెనాల్టీ విధించబడుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్, సిబ్బంది కొమ్మాలు, శ్యాం, నాగరాజు, రైతులు రంగరాజు శ్యాంసుందరన, మైనాల రవీందర్, మోడెం వెంకన్న, బానోతు శ్రీన్‌నాయక్, నాంపల్లి రాంబాబు, హంససుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# సైకాలజిస్ట్స్ అసోసియేషన్ కార్యవర్గ కమిటీ ఎన్నిక

*సంగెం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :*

తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రామచందర్ మార్గంలో టీపీఏ రాష్ట్ర కమిటీ నిర్ణయించిన మేరకు రాష్ట్ర కమిటీ ముఖ్య ప్రతినిధి సైకాలజిస్ట్ డాక్టర్ మురళీధర్‌రావు ఆధ్వర్యంలో శనివారం వరంగల్ జిల్లా సైకాలజిస్ట్ నూతన కార్యవర్గ కమిటీ ఎన్నికను నిర్వహించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గ కమిటీ అధ్యక్షులు బి. మిథున్‌గౌడ్, ఉపాధ్యక్షులు కె. సృజనారెడ్డి, ఎస్. నాగలక్ష్మీ, ప్రధాన కార్యదర్శి బొజ్జ సురేష్, సహాయ కార్యదర్శులు పోగు అశోక్, జి. గోవర్ధన్, కోశాధికారి శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు బి. రంజిత్ తదితర సభ్యులు



ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మురళీధర్‌రావు తెలిపారు. ఈసందర్భంగా మురళీధర్‌రావు మాట్లాడుతూ సమాజంలో ఎంతోమంది తమ వైవాహిక జీవితంలో ఎన్నోరకాల రుగ్మతలతో ఆర్థికంగా మానసికంగా కృంగిపోయి తమదైనందన జీవితంలో నిత్యం ఏదో ఒక సమస్యతో బాధతో ఆందోళన చెందుతు తమ ఆరోగ్యాలను క్షీణింప చేసుకుంటున్నారని, దీంతో చివరకు జీవితంపైవిరక్తి చెంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. సమాజంలో ఇలాంటి సంఘటనలను నియంత్రించే కర్తవ్యం సైకాలజిస్టుల చేతుల్లో ఉందని, గ్రామీణ స్థాయి నుంచి మండల, జిల్లాస్థాయిల్లో ప్రజల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని, జిల్లా కమిటీ సైకాలజిస్టులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో వివిధ జిల్లాల సైకాలజిస్టులు పాల్గొన్నారు.




# పర్వతాల శివాలయానికి వాటర్ కూలర్ విరాళం

*పర్వతగిరి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త*




మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన కోదాటి కిషోర్ రావు పావని దంపతులు రూ.35000 విలువ కలిగిన 100 లీటర్ల వాటర్ కూలర్‌ను పర్వతాల శివాలయానికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులు ఈ వేసవిలో తమ దాహార్తిని తీర్చేందుకు తాము ముందుకు వచ్చి ఈ కూలర్‌ను అందించినట్లు దీనికి భక్తులు సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. ఆ మహాదేవుని కరుణ కటాక్షాలు భక్తులందరిపైన ఉండాలని వారు ఆకాంక్షించారు. భక్తుల శ్రేయస్సును కోరి అందించిన దాతను ఆలయ కమిటి, చైర్మన్‌తో పాటు అర్చకులు, భక్తులు అభినందించారు.

# ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కో ఆప్టెడ్ సభ్యులు

*పర్వతగిరి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త*



ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణ పనులను జిల్లా కో ఆప్టెడ్ సభ్యులు సర్వర్ పరిశీలించారు. దౌలత్ నగర్‌లో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం రూర్భన్ ప్రాజెక్టులో ఎమ్మెల్యే ఆరూరి రమష్ మంజూరు చేయించారు. అట్టి నార్మణ పనులు పూర్తి కావస్తున్నాయి. తుది నిర్మాణ దశలో ఉన్న ఉపకేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కో ఆప్టెడ్ సభ్యులు నాణ్యత విషయంలో రాజీపడకుండా నిర్మిస్తున్నారని ఆయనన్నారు. పనులను పూర్తి చేసిన వెంటనే ఎమ్మెల్యేతో ప్రారంభించడానికి సిద్ధం చేయాలని ఆయన అధికారులను కోరారు. ఇస్లావత్ తండ, చెరువు కొమ్ము తండ, దౌలత్ నగర్ మూడు గ్రామాలకు ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం మంజూరు ఇప్పించారు. సబ్ కాంట్రాక్టర్ దొనికి కొమురయ్య, మేస్త్రీలు ఉన్నారు.

# మోడీ బహిరంగ సభకు తరలిన బిజెపి శ్రేణులు

*రాయపర్తి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త*

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పలు అభివృద్ధి శంకుస్థాపన ప్రారంభోత్సవాలు జాతీకి అంకితం చేయడానికి తెలంగాణకు విచ్చేస్తున్న సందర్భంగా శనివారం సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభకు రాయపర్తి, వర్ధన్నపేట మండలాల నుండి బిజెపి శ్రేణులు నాయకులు తరలివెళ్లే వాహనాలకు జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు జడ సతీష్, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంజా వెంకటేశ్వర్లు, కొండేటి సత్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లెపాక అనిల్, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అయిత రవి, ఒబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి పెద్దూరి రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి

**-ఎంపిపి వేములపల్లి ప్రకాష్ రావు**

**ఖానాపురం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ఎంపిపి వేములపల్లి ప్రకాష్ రావు అన్నారు.శనివారం నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సూచన మేరకు బుధరావుపేట గ్రామంలోని ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్నటువంటి కూలీలందరూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఖానాపురం ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయటానికి కుట్ర చేస్తూ 30 వేల కోట్ల నిధులు



తగ్గించడం మూలంగా కూలీలకు పని దినాలు తగ్గాయి.ఉపాధి హామీ కూలికి 257 రూపాయలు కనీస కూలి ఇవ్వాలని చట్టం ఉన్నప్పటికీ ఏ ఒక్క కూలీ కూడా 100 మించడం లేదు.పని ప్రదేశాల్లో కనీస మౌళిక సదుపాయాలైన టెంట్, మంచి నీరు, గడ్డపారలు, పారలు, తట్టలు అందించడం లేదు.కనీస వేతన చట్టం ప్రకారం ఎనిమిది గంటలు పనిచేసిన కూలీకి 480 రూపాయలు ఇవ్వాలని ఉన్నప్పటికీ ఉపాధి హామీ కూలీలకు మాత్రం కనీస కూలి అందడం లేదు.ఆన్లైన్ సిస్టం పెట్టడం వల్ల గ్రామీణ అటవీ ప్రాంతాల్లో సిగ్నల్స్ లేకపోవడంతో ఉదయం 10 గంటలకు సాయంత్రం 4 గంటలకు ఫోటో కంప్యూటర్లో అప్లోడ్ చేయాలని నిబంధన ఉండటం వల్ల కూలీలు పనులకు దూరం అవుతు న్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలని అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాసా ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ సుదగాని రమ మురళి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, రైతుబంధు కమిటీ మండల కో ఆర్డినేటర్ కంచారపు వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు,బిఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు, పెద్ద ఎత్తున ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# రాష్ట్ర విభజనలో ఇచ్చిన హామీలను విస్మరించిన మోడీ గో బ్యాక్

**నర్సంపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర విభజన హామీలను మరిచిన మోడి గో బ్యాక్ అని సిపిఐ రాష్ట్ర నాయకులు పంజాల రమేష్ అన్నారు.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పేరుతో కొత్త వేషధారణతో తెలంగాణకు వస్తున్న ప్రధాని నరేంద్రమోడి రాకను నిరసిస్తూ నేడు నర్సంపేట మండల సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ విభజన హామీలైన గిరిజన విశ్వవిద్యాలయం, బయ్యారం ఉక్కు కర్మాగారం, ఎయిమ్స్ లాంటి హామీలను అమలు పర్చకుండా కనీసం వాటి అమలు కోసం ప్రయత్నం చేయ్యకుండా తెలంగాణకు రావడం అన్యాయమన్నారు. రామగుండంలో సింగరేణి ప్రైవేటు పరం చేయ్యబోము అని హామీ ఇచ్చి మళ్లీ మూడు గనులకు టెండర్లు పిలవడం ఒక ప్రధాని స్థాయి వ్యక్తి రాజకీయాల కోసం అబద్దాలు ఆడటం ఘోరమైన తప్పిదమని అన్నారు. జీఎస్టీ ద్వారా వచ్చిన 20లక్షల కోట్లలో 17 లక్షల కోట్లు పేద మధ్య తరగతి ప్రజల నుండి వసూలు చేసినట్టు సాక్షాత్తు పార్లమెంట్లో ప్రకటించారని పన్నులు కట్టేది పేద మధ్య తరగతి ప్రజలైతే, పన్నుల రూపంలో ఇచ్చిన లోన్లుమాఫీతో లాభపడేది సంపన్నులని ఈ రకంగా పన్నులు పెంచి పేద ప్రజలపై భారం




మోపి సంపన్నులకు దోచిపెడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నర్సంపేట మండల కార్యదర్శి గడ్డం యాకయ్య, మహిళా సమైఖ్య జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత, గడ్డం నాగరాజు, చెట్టె మమత, హంస మంజుల, పల్లకొండ యశోద, ఎండి పాషా, దండిగల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రవీందర్ మృతి వ్యాపార వర్గాలకు తీరని లోటు



**నర్సంపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణ టిడిపి అధ్యక్షులు ప్రముఖ వ్యాపారవేత్త బంక రవీందర్ అకాల మరణం వ్యాపార వర్గాలకు తీరనిలోటని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.పట్టణంలోని 22వ వార్డుకు చెందిన కే.శే.బంక రవీందర్ గుండెపోటుతో మృతి చెందగా వారి భౌతిక కాయానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి, పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, పట్టణ కార్యదర్శి మోటం రవి, పట్టణ ఓబీసీ ఉపాధ్యక్షులు ఒర్సు సాంబయ్య, ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాల శీను, శ్రీరామోజు మురళీ, లక్కాస్ రమేష్, ఒర్సు శ్రీను, గాజుల రమేష్, పొన్నం నరసింహారెడ్డి, దండెం రతన్ కుమార్, కోయ శ్రీనివాస్, నాంపల్లి వెంకటేశ్వర్లు, డిసి బాబా, దేశి సాయి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మొటిక్ మెస్ ఛార్జీలు పెంచాలి

**నర్సంపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మొటిక్ మెస్ ఛార్జీలు పెంచాలని ఏఐఎఫ్‌డీఎస్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు అన్నారు.శనివారం స్థానిక నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామంలో అర్బన్ రెసిడెన్సి స్కూల్ను ఏఐఎఫ్‌డీఎస్ అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో సందర్శించి పలు సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.వారితో కలిసి భోజనం చేశారు.అనంతరం మార్త నాగరాజు మాట్లాడుతూ అర్బన్ రెసిడెన్సి స్కూల్లో చదువుకునే విద్యార్థుల్లో బడి మానేసిన పిల్లలు,అనాధ పిల్లలు, ఆర్థిక స్థోమత లేని పిల్లలు చదువుకుంటున్నారు.వారికి రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మొటిక్ మెస్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని,సరిపడా సౌకర్యాలు కల్పించాలని అన్నారు.ఇలాంటి పిల్లలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన నిధులు కేటాయించి మంచి విద్యను అందించాలని అన్నారు.పాఠశాలలో విద్యార్థులకు పడుకోవడానికి బెడ్స్, వాటర్ కోసం కూలింగ్ బాక్సులు, విద్యార్థులకు హెల్త్ చెకప్లు చేయించాలని డిమాండ్ చేశారు.

## బాధితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**నల్లబెల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



మండలంలోని పంతులుపల్లి గ్రామానికి చెందిన గుండెబోయిన సురేందర్ తీవ్ర అనారోగ్యానికి గురికాగా ఆ బాధిత కుటుంబానికి రుద్రగూడెం గ్రామానికి చెందిన సామాజిక వేత్తం వక్కల వెంకటేష్ పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడంతో ఆ ఆర్థిక సహాయాన్ని స్థానిక సర్పంచ్ గోనె శ్రీదేవి బాధిత కుటుంబానికి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వ్యక్తులకు సహాయం చేయడం మన అందరి బాధ్యతని అలా అనారోగ్యంతో బాధపడుతున్న సురేందర్ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించి వెన్నంటి ఉంటామన్న దాతలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కారనక్రమంలో మాజీ సర్పంచ్ ఆసం చంద్రమౌళి, వార్డు సభ్యులు లావణ్య, వెంకటేష్, స్థానికులు కిషోర్, దామోదర్, గోవర్ధన్, రవీందర్, రాజేందర్, యువజన సంఘం సభ్యులు సాయి, నరేష్, రాజు, వంశీ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ప్రగల్భాలతో పాలనను నడుపుతున్న బీఆర్ఎస్ పార్టీ



**నర్సంపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

తెలంగాణ సెంటిమెంట్తో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ ప్రగల్భాలతో ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతుందని ఎపిసిసి సభ్యులు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా శనివారం మండలంలోని కమ్మలపల్లి, దాసరపల్లి, సీతారామనాయక్‌తండా, పర్శునాయక్‌తండాలలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1200 మంది యువకులు బలిదానం చేస్తే సిద్ధించిన ప్రత్యేక రాష్ట్రంలో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి కేసిఆర్ కుటుంబ పాలన చేస్తూ ధనార్జనే ధ్యేయంగా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాడన్నారు. ఉద్యమ సమయంలో కూడు, గూడు నీడ కోసం ఇబ్బందులు పడ్డ కేసిఆర్ కుటుంబం అధికారాన్ని అడ్డం పెట్టుకొని కోట్ల రూపాయలు అక్రమ సంపాదన కూడబెట్టుకొని నేడు దేశాన్ని శాసించే స్థాయికి ఎదిగాడంటే వారి అభివృద్ధి ఏ స్థాయికి చేరిందో రాష్ట్ర ప్రజలు గమనించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 2014లో టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పుడు మిగులు బడ్జెట్ ఉండగా 2014 నుంచి 18 వరకు ఐదేండ్ల పాలనలో రెండు లక్షల 20వేల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా తీయించిన కేసిఆర్ ఓట్ల రాజకీయం పేరుతో రాష్ట్రంలో ఓటు బ్యాంకును పెంచుకోవాలనే ఉద్దేశంతో ప్రజలు అడగకున్నా తన ఇష్టం వచ్చిన పథకాలను ప్రవేశపెట్టి డబ్బును వృధా చేసి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చాడన్నారు. మేక వన్నె పులిలా ప్రవర్తించిన కేసిఆర్‌ను నమ్మిన రాష్ట్ర ప్రజలు రెండో సారి సైతం అధికారం కట్టబెట్టారు. అధికారం చేపట్టిన తొమ్మిదేళ్ల కాలంలో ప్రస్తుతం నాలుగు లక్షల వేల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి దింపి ప్రజలను మోసం చేస్తున్నాడన్నారు. వ్యక్తిగత ప్రయోజనాలతో పాటు కుటుంబ ప్రయోజనాలకే ప్రాముఖ్యతను ఇస్తూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్న కేసిఆర్ నైజాన్ని రాష్ట్ర ప్రజలు ఇప్పటికైనా గమనించాలన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను అధోగతి పాలు చేస్తుందని నిత్యవసర సరుకుల ధరల పెంపకం నిరుద్యోగం తాండవిస్తుంటే అటు బిఆర్ఎస్ ఇటు బిజెపి అధికార దాహం కోసం రాజకీయ పరంగా అంతర్గత సంబందాలు పెట్టుకొని ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయం కోసం కుట్రలు పన్నుతున్నారన్నారు. రెండు పార్టీల మోసాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని రాభోయే రోజులు కాంగ్రెస్ దే అని దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఒర్సు తిరుపతి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల పార్టీ అద్యక్షుడు బానోతు లక్ష్మన్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం పంపిణి

**ఖానాపురం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**



ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన దాసరి భిక్షపతి(63) కుటుంబానికి ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్‌లు రెండు క్వింటాళ్ల బియాయన్ని అందజేశారు. మృతుని కుమారుడైన బిఆర్ఎస్ మండల మీడియా కన్వీనరైనా రమేష్‌కు పలువురు 12వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, గ్రామ పార్టీ అద్యక్షులు మచ్చిక అశోక్, ఎంపిటిసిలు బోడ పూలు భారతి, మద్రి రామస్వామి, వడ్డె రాజశేఖర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపేటలో సీతక్క ఇఫ్తార్ విందు

**కబరస్తాన్‌లకు ప్రహరీ గోడ నిర్మించాలి**
**నిరుపేద ముస్లింలకు జీవనోపాధి కల్పించాలి**
**ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలి**
**ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే డా. సీతక్క**



**వెంకటాపూర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** రంజాన్ పర్వదినం పురస్కరించుకొని వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేటలో కాంగ్రేస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే డా. సీతక్క ముస్లిం సోదరులకు శుక్రవారం రాత్రి ఇఫ్తార్ విందు ఇచ్చారు. సీతక్క పీఆర్వో బొమ్మకంటి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మదీన మజీదు కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సర్వర్ అహ్మద్ అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరు కలిసిమెలిసి ఉండాలని అనా న్నరు. కాంగ్రేస్ పాలనలో ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు మజీదులకు, కబరస్తాన్‌లకు ప్రహరీ గోడులు నిర్మించేదని, వారి సంక్షేమానికి ఎన్నో పథకాలు రూపొందించినట్లు ఆమె పేర్కొన్నారు. నిరుపేద ముస్లింలకు ఉపాధి కోసం శాశ్వత పరిష్కారాలు సూచించాలని తెలిపారు. పేద ముస్లింలకు జీవనోపాధి కోసం చిన్న చిన్న వ్యాపారులకు పెట్టుబడిగా, గరీబ్ ముస్లిం స్త్రీలకు కుట్టు మిషన్లు ఇవ్వాలని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ కలి ్పస్తామని చెప్పి ప్రభుత్వం ఇంత వరకు అమలు చేయలేదని ఆమె విమర్శించారు. ఇప్పటికైనా మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం దృష్టి సారించాలని సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎండీ. నాసర్, ఎండీ. సాదిక్, ఎస్‌డి. ఖాసీం, పఠాన్ హుస్సేన్, ఎండీ. సిరాజ్, ఎండీ. యాకుబ్ పాషా, అలీ పాషా తదితరులు పాల్గొన్నారు. కాగా ఇఫ్తార్ విందులో కాంగ్రేస్ పార్టీ టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్, ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, వర్కింగ్ కమిటీ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్, లక్ష్మీదేవిపేట గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ తిరుపతి, సీనియర్ నాయకులు మిల్కూరి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిబిజికెఎస్ మహాధర్నాలో పాల్గొన్న గోవింద్ నాయక్



**ములుగు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం తెలంగాణలోని సింగరేణి బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్ ఆదేశం మేరకు భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర గండ్ర జ్యోతి ఆధ్వర్యంలో చేపట్టిన జంగ్ సైరన్ మహా ధర్నా కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ హాజరయ్యారు.

## రామచంద్రాపూర్‌లో ఘనంగా సర్వర్ 36వ వర్ధంతి



**ములుగు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని రామచంద్రాపూర్ గ్రామంలో కామ్రేడ్ ఎండీ. సర్వర్ 36వ వర్ధంతి వేడుకలు సర్వర్ స్మారక ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షురాలు తస్లీమా మహ్మద్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ సర్వర్ పేద ప్రజల పెన్నిదని, అణగారిన ప్రజల పక్షాన పోరాటాలు చేసి అసువులు బాశాడని తెలిపారు. నీతికి నిజాయితికి మారుపేరని, నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి పనిచేసినా నాయకుడని అన్నారు. సందర్భంగా తన తండ్రి స్మారకార్థం గ్రామపంచాయతీకి స్వర్గ రథం సర్పంచ్ సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా కమి టి సభ్యుడు జంగిలి సుధాకర్, బోయిని సాంబయ్య, అమరజీవి సిరివొమ్ముల లక్ష్మీనారాయణ కుమారుడు సిరివొమ్ముల భాస్కర్ పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ పర్యటనను వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ

**- రాష్ట్ర విభజన హామీలను అమలు చేయని కేంద్ర ప్రభుత్వం**
**-సిపి(ఐ)ఎం ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి**




**గోవిందరావుపేట ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విభజన హామీలను ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం దుర్మార్గమని సిపి(ఐ)ఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పసరలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ పర్యటన కోసం వచ్చిన ప్రధానిమంత్రి నరేంద్ర మోడీ రాకకు నిరసిస్తూ సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్ల జెండాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ విభజన హామీలు ఇచ్చి 9 సంవత్సరాలు పూర్తయిన నేటి వరకు ఏ ఒక్కటి కూడా అమలుకు నోచుకోలేదని పేర్కొన్నారు. ప్రధానంగా ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం, బయ్యారంలో ఉక్కు, ఫ్యాక్టరీ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇస్తానని ప్రకటించి నేటికి అమలు చేయని ప్రధాని తెలంగాణకు ఇంకే చేస్తాడని పేర్కొన్నారు. ఇప్పటికే తెలంగాణ నల్ల బంగారం బొగ్గు గనులను ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పాలని అంతేకాకుండా పేదప్రజలు వాడుతున్న గ్యాస్, పెట్రోల్ ధరలో విపరీతంగా పెంచి దేశంలో సామాన్యుడు నిత్యవసర వస్తువులు కొనుక్కోలేక ఇబ్బంది పడుతున్నారని, పబ్లిక్ రంగ ఆస్తులని ఇప్పటికే వారు చౌకగా ఆదాని, అంబానీలకు అమ్ముతున్నారని, రాష్ట్రాలు హక్కులను హరిస్తున్నాడని పేర్కొన్నారు. ఇలాంటి మోడీ రాకను సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తుందని తెలంగాణ ప్రజలందరూ కూడా వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పొదిళ్ల చిట్టిబాబు, గొంది రాజేష్, సిపిఎం సీనియర్ నాయకులు అంబాల పోషలు, సప్పిడి యాదిరెడ్డి, గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు, సామ చంద్రారెడ్డి, రాజు, సత్యనారాయణ, దేవరాజు, గట్టు రామకృష్ణ, ఉదయ్, కిరణ్, సంజీవ, శ్రావణ్, రాజేశ్వరి, జ్యోతి, కవిత, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## సింగరేణి జంగ్ సైరన్‌కు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు



**ములుగు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం తెలంగాణలోని సింగరేణి బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణను నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన జంగ్ సైరన్ మహా ధర్నా కార్యక్రమానికి ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు సోమవారం తరలివెళ్లారు. మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ కవితలు హాజరైన ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతు మోదీ హటావో, సింగరేణి బచావో అంటూ నినాదాలు చేశారు. సింగరేణి బొగ్గు బ్లాకులను ప్రవేటీకరణ చేయడం కేంద్ర ప్రభుత్వం దుర్మార్గమైన చర్య అని అన్నారు. సింగరేణి కార్మికులతో పెట్టుకోవడం బిజెపి ప్రభుత్వం పతనం ప్రారంభమైందని తెలిపారు. తరలి వెళ్లిన వారిలో ములుగు పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, యువజన విభాగం నియోజకవర్గ ఇంచార్జీ కోగిల మహేశ్, ములుగు యువజన విభాగం అధ్యక్షుడు బైకాని సాగర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు రాజా హుస్సేన్, ములుగు మండల ఉపాధ్యక్షులు అజార్, జాకారం సర్పంచ్ దాసరి రమేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లియాకత్ అలీ, గజ్జి నగేష్, భూపాలపల్లి టీజీబికేఎస్ జనరల్ సెక్రటరీ వాంకుడోతు ప్రేమ్ కుమార్ లు ఉన్నారు.

## విభజన హామీలు విస్మరించిన నరేంద్రమోడీ గో బ్యాక్

**- సిపిఐ, సిపిఎం**



**ములుగు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** విభజన హామీలు విస్మరించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గో బ్యాక్ అని సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ. ఆజాద్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విభజన హామీలను అమలు చేయలేదని, గిరిజన యూనివర్శిటీ, బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట్ కోచ్ ఫా ్యక్టరీ ఇప్పటి వరకు అమలు చేయకపోవడం దుర్మార్గమైన చర్యని అన్నారు. సింగరేణితో పాటు అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేయడం కోసం పనిచేస్తున్న మోడీ రాబోయే రోజుల్లో ఒక్క ప్రభుత్వ రంగం కూడా ఉండబోదని వారు ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఇంజం కొమురయ్య, తుమ్మ చెంచురెడ్డి, సిపిఎం నాయకులు మామిడి నట్ రాజు, మహారాజు నారాయణ, బోడ రమేష్, చంటి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు రాష్ట్రాల సరిహద్దుల్లో భీష్మ శంకరుని జాతర

### అధిక సంఖ్యలో జాతరకు భక్తుల రాక
### వసతుల లేమితో జాతర ప్రాంగణం
### ప్రభుత్వం చొరవ తీసుకొని దేవుని గుడి నిర్మించాలని భక్తుల వినతి



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**
తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు అడవిలో భీరయ్య జాతరను వాజేడు మండలం టేకులగూడెం గ్రామపంచాయతీ పరిధిలో అత్యంత వైభవంగా జాతరను నిర్వహిస్తున్నారు. ఈ జాతర టేకులగూడెం, తాళ్లగూడెం మధ్య దట్టమైన అడవుల్లో బీరమయ్య జాతరను గిరిజనులు నిర్వహిస్తున్నారు. బీరమయ్య జాతర ఆదివాసీలతో పాటు ఆదివాసేతరులు తెలంగాణ జిల్లాలైన ములుగు, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని మండలాల ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుండి బీజాపూర్, భూపాలపట్నం పరిసర ప్రాంతాల నుండి గిరిజనులు, గిరిజనేతరులు అధిక సంఖ్యలో పాల్గొని బీరమయ్య దేవుని దర్శించుకుంటారు. బీరమయ్య దేవుఇన్న పూర్వం నుండి తమ పూర్వీకులు బీరమయ్య జాతరను నిర్వహిస్తున్నారని పూజరి వాసం బాబు అంటున్నారు. బీరమయ్యే దేవుడు వరాలు,



కోరకలు తీర్చే దేవుడని అని భక్తులు నమ్ముతున్నారు. శనివారం రోజున జాతర ప్రారంభంలో కాడెకల్ గ్రామం నుండి లక్ష్మీదేవిని, గంగారాం గ్రామం నంఉడి సారాలమ్మ దేవతలను బిర్మయ్యగుట్టల మీదగల గద్దెలకు చేరుస్తారు. ఆదివారం రోజున భక్తులు మొక్కలు చెల్లించుకుంటారు. సోమవారం రోజున భక్తులు తిరిగి ప్రయాణం చేస్తారు.

### బీర్మయ్య దేవుడికి గుడి ఏర్పాటు చేయాలి

పూర్వం నుండి గిరిజనులు భీష్మ శంకరుని జాతర జరుపుతున్నారు. ఇప్పటివరకు కూడా టేకులగూడెం గ్రామస్తులు తాత్కాలిక గుడి ఏర్పాటు చేసి జాతర నడిపిస్తున్నారు. ఇప్పటివరకు భీష్మ శంకరునికి అమ్మవార్లకు గుడి లేదు, ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని గుడి ఏర్పాటు చేయాలని ఆలయ సిబ్బంది భక్తులు కోరుకుంటున్నారు.



### కరెంట్ సౌకర్యం కల్పించాలి

లొటపేట గండి వద్దగల బీర్మయ్య జాతర దట్టమైన అడవుల్లో తెల్లవార్లు అమ్మవార్లను ఆడిస్తారు. కానీ ఇక్కడ విద్యుత్ సౌకర్యం లేకపోవడం వలన జనరేటర్ సౌకర్యంతో వెలుగులు ఏర్పాటు చేస్తారు. కావున విద్యుత్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి ఎంతైనా ఉంది.

### నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలి

జారతలో గోదావరి పక్కనే ఉన్నప్పటికీ త్రాగునీటికి భక్తులు ఇబ్బంది పడుతున్నారు. కావున ప్రభుత్వం గుర్తించి భక్తుల సౌకర్యం కోసం త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టాలని భక్తులు అంటున్నారు. బీర్మయ్య జాతర పూర్వం నుండి నిర్వహిస్తున్నమని స్థానిక ఎంపీటీసీ యాలం చిట్టిబాబు అన్నారు. ఈ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని ఎంపీటీసీ అన్నారు. ఈ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు. కాబట్టి ప్రభుత్వం జాతరలో కనీస వసతులు ఏర్పాటు చేయ్యాలని అన్నారు. ఇప్పటివరకు జాతరకు ప్రభుత్వం ఎలాంటి ఆర్థిక సహాయం సహకారాలు చేయలేదని అన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
# కాంట్రాక్టు అధ్యాపకునికి డాక్టరేట్



**నర్సంపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేటలో పనిచేస్తున్న కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన ఒప్పంద అధ్యాపకులు వడిచర్ల పూర్ణచందర్‌కు ఉస్మానియా యూనివర్శిటీ కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ వి.ధనలక్ష్మి పర్యవేక్షణలో పరిశోధన చేసి సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి గాను ఉస్మానియా యూనివర్శిటీ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ వర్ధిని డాక్టరేట్ ప్రధానం చేశారు. డాక్టరేట్ అవార్డు పొందిన శ్రీ వి.పూర్ణచందర్‌ను ప్రభుత్వ డిగ్రీ కళాశాలల కాంట్రాక్టు లెక్చరర్ల అసోసియేషన్(475) రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరమల్ల దేవేందర్ రెడ్డి, సంఘ సభ్యులు రమేష్, వెంకన్న, శంకర్, రాజ్ కుమార్, రఘోత్తమ్ రెడ్డి ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు.

# బలగం సినిమా చూపించిన సర్పంచ్

**కేసముద్రం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
మండలంలోని కోమటిపల్లి గ్రామ ప్రజలకు అక్కడి సర్పంచ్ నీలం యాకయ్య ఆధ్వర్యంలో బలగం సినిమా చూపించారు. సర్పంచ్ తన స్వతం ఖర్చులతో గ్రామంలో ఈ సినిమా ప్రదర్శన చేపట్టారు. మంచి ఇతివృత్తంతో తెలంగాణ యాస, భాషతో కొనసాగిన ఈ సినిమా ప్రతి కుటుంబం చూడాలనే భావనతోనే సినిమా ప్రదర్శనకు తాను ముందుకొచ్చినట్లు సర్పంచ్ తెలిపారు.

# ఉపాధి హామి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం : ఎర్రబెల్లి

### కేంద్రం కుట్రలు అడ్డుకోవాలి
### ఉపాధిహామిని వ్యవసాయ రంగానికి అనుసందానం చేయాలి
### కూలీలకు గిట్టుబాటు ధర ఇవ్వాలి

**దుగ్గొండి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలు అన్నారు. మండలంలోని మహ్మదాపురం గ్రామంలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన శనివారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిపైన కక్ష పెట్టిందన్నారు. ఉపాధిహామి పథకం కూలీల పొట్ట కొడుతుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసందానం చేయాలని కేసీఆర్ అసెంబ్లీలో తీర్మాణాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. ఉత్తర యుద్దం మహ్మదాపురంలో మంత్రి, ఎమ్మెల్యే కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రికి ఉత్తరాలను పోస్టు చేశారు. రోడ్డు పనులకు రూపాయలు 4 కోట్ల 41 లక్షలతో మహ్మదాపురం, వెంకటాపురం నుండి రాజేశ్వరావుపల్లి నిర్మాణానికి నిధులు మంజూరి చేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బడుగు బలహీణ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా నిలుస్తున్నారన్నారు. రైతులకు 24గంటల ఉచిత విద్యుత్‌ను, రెండు పంటల కోసం నీరు, రైతుబంధు, బీమా పథకం ప్రవేశపెట్టి రైతుకు అండగా నిలుస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులపై అనేక ఆంక్షలు విధిస్తూ కరెంట్ మోటర్లకు మీటర్లు పెట్టాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఎవరువుల విత్తనాల రేట్లు పెంచుతూ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంపై సవితి తల్లి ప్రేమను కనబరుస్తూ తెలంగాణ ప్రాంతానికి ఏమి చేయడం లేదన్నారు. వ్యవసాయ కూలీకి రోజుకు రూపాయలు 257 ఇవ్వాలని చట్టం ఉన్నప్పటికి ఒక్క కూలీకి వంద రూపాయలు మించడం లేదన్నారు. గ్రామాల్లో ప్రజలు మట్టి రోడ్లతో ఇబ్బందులు పడకుండా ఉండాలని రోడ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ఒక ఎకరానికి రూపాయలు పదివేలు నష్టపరిహారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, ఎంపిటిసి చింత లావణ్య యుగేందర్, సొసైటి చైర్మన్ ఊరటి మైపాల్‌రెడ్డి, మోర్తాల రాజు, శంకేషి కమలాకర్, ఎట్టబోయిన స్వామి, రేవూరి సురేందర్‌రెడ్డి, ఊరటి రవి, పైడయ్య, మోడెం విద్యాసాగర్, మేర్గు రాంబాబు, ముదురకోల కృష్ణ, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, గుండాల మదన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### నల్లబెల్లిలో....

మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామి పథకాన్ని అందరికి అన్నంపెట్టే అన్నదాతల వ్యవసాయ పనులకు అనుసంధానం చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని మూడుచెక్కలపల్లి గ్రామంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి ఉత్తరాల ఉద్యమం ద్వారా స్థానిక పోస్టాఫిస్ ద్వారా ఉత్తరాలు పంపించారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశానుసారం ఈ ఉత్తరాల ఉద్యమాన్ని చేపట్టినట్లు అన్నదాతలకు ఆర్థిక చేయూతనందించేందుకు ఉపాధిహామి పథకం దోహద పడుతుందని దీని కోసం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రితో పాటు కేంద్ర ప్రభుత్వానికి లక్ష ఉత్తరాల ఉద్యమంలో భాగంగా పంపించే కార్యక్రమం చేపట్టామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి కోటిలింగాచారి, క్లస్టర్ ఇంచార్జిలు హింగ్లె శివాజీ, మామిండ్ల మోహన్‌రెడ్డి, గోనెల నరహరి, స్థానిక సర్పంచ్ పూల్‌సింగ్, ఎంపిటిసి దేవదాస్, ఉపాధిహామి కూలీలు రైతులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

### చెన్నారావుపేటలో....

మండలంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు శనివారం పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు. ఉపాధి హామి పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలంటూ డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని పాపయ్యపేట గ్రామంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రికి ఉత్తరాలు రాసి పోస్టు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, జడ్పిటిసి బానోతు పత్తినాయక్, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, అమీనాబాద్ సొసైటి చైర్మన్ మురహరి రవి, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, మాజీ ఎంపిపి జక్క అశోక్, కంది కృష్ణచైతన్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు బుర్ర సుదర్శన్‌గౌడ్, సర్పంచ్ లక్ష్మి, ఉపసర్పంచ్ వెంకన్న, సొసైటి డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, భూక్య బాల్‌సింగ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

### నెక్కొండలో...

మండలంలోని పెద్ద కోర్పోలు గ్రామంలో నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉపాధిహామి పథకాన్ని వ్యవసాయినిక అనుసందానం చేయాలని డిమాండ్ చేస్తూ పోస్టర్ కార్డుల ద్వారా జాతీయ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రికి సందేశాన్ని పంపిని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ ఎంపిపి జాటోతు రమేష్‌నాయక్, బిఆర్ఎస్ పార్టీ నెక్కొండ మండల అద్యక్షుడు సంగాని సూర్య, జడ్పిటిసి సరోజ హరికిషన్‌నాయక్, మాజీ వైస్ ఎంపిపి సారంగపాణి, గ్రామ సర్పంచ్ మహబూబ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.





# అంగరంగ వైభవంగా 3వ రోజు గోవిందరాజస్వామి రథయాత్ర

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

ప్రసిద్ధ గోవిందరాజస్వామి పెద్ద రథయోత్సవం మూడవ రోజు సత్య హాస్పిటల్ వీధి గిర్మాజిపేట బొడ్రాయి విధుల గుండా శ్రీ హనుమత్ శివాలయం చేరుకుంది. శనివారం జరిగిన రథయాత్రలో డప్పు వాయిద్యాలతో కోలాట కళాకారులతో అంగరంగ వైభవంగా పురవీధుల గుండా రథసారథులు పెద్ద రథాన్ని తీసుకురాగా నిర్వాహకులకు, కళాకారుల సిబ్బందికి కూచన క్రాంతికుమార్ మట్టెవాడ ఆనంద్‌రావు మిత్ర బృందంచే అన్నదానం ఏర్పాటు చేశారు. రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు చింతాకుల సునీల్ మాట్లాడుతూ ముదిరాజ్‌ల యొక్క గోవిందరాజస్వామి రథోత్సవం మూడవ రోజు నగర పురవీధుల గుండా హనుమాన్ గుడి వరకు శనివారం చేరుకుంది. ఇక్కడ ప్రజలు భక్తులు చూపిస్తున్న ఆదరణ మాకు ఎంతో ఆనందం కలుగజేస్తుందని హర్షం వ్యక్తం చేశారు. స్థానిక కార్పొరేటర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ పూర్వ కాలంలో నగరం మొత్తం ప్లేగు వ్యాదితో బాదపడుతున్నప్పుడు దిక్కుతోచని స్థితిలో ప్రజలు వలసలు పోతున్న క్రమంలో అప్పటి అయ్యవార్లు శ్రీగోవిందరాజస్వామి వారికి అభిషేకించి ఆ నీటిని పురవీధుల గుండా చల్లి రథయాత్ర చేపట్టడం జరిగింది. దాంతో అప్పటి ప్రచారం అందరూ వ్యాది విముక్తులై సుఖ సంతోషాలతో ఉన్నారని కనుకనే అదే తంతుగా ప్రతి ఏటా ఈ యొక్క రథయాత్రను మా ముదిరాజులం నిర్వహించడం జరుగుతుందని ఈ రథయాత్రను చేయడం జన్మజన్మల అదృష్టంగా భావిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ పెద్దలు బీఆర్ఎస్ నాయకులు, స్థానిక నాయకులు, భక్తులు కోలాట బృందాలు, డప్పు వాయిద్య బృందాలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.








## ఎస్సై ఎగ్జామ్స్ అభ్యర్థులకు హెల్ప్ డెస్క్




వరంగల్, క్రైం, ప్రభాతవార్త :

రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఎస్సై పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు సహాయార్థం వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్ ఆదేశాలతో స్థానిక ఇంతేజార్ గంజ్ ఇన్స్‌నెక్టర్ డి.మల్లేష్ యాదవ్ సూచనలతో వరంగల్ బస్‌స్టాండ్ ప్రాంతంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా నగరంలో హాజరయ్యే భ్యర్థులకు వారి పరీక్ష సెంటర్లు దిశ దశ చూపించడానికి ఉదయం నుండి ఎగ్జామ్స్ అయ్యేవరకు హెల్ప్ డెస్క్ నిర్వహించారు. అభ్యర్దులకు టెక్నికల్ సమస్యలు తలెత్తకుండా పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను పంపించడం జరిగిందని హెల్ప్ డెస్క్ ఇంచార్జి గట్టు ఉపెందర్ తెలిపారు.

# మాట ఇచ్చాను నెరవేర్చాను

### మైసయ్యనగర్‌ను స్లమ్ లెస్ కాలనీగా మార్చడం సంతోషకరం

### త్వరలో పట్టాలు అందించే బాధ్యత నాది

### ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

జీవో 58, 59పై 35వ డివిజన్ మైసయ్యనగర్‌లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం జనరల్ బాడి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ గుడిసె వాసులందరికి లబ్ధి చేకూరేందుకు ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని 1998లో ఇక్కడ గుడిసెలు వేస్తే దాదాపు 18 సంవత్సరాలు మిమ్మల్ని పట్టించుకున్న నాథుడే లేడు కానీ తాము మేయర్, ఎమ్మెల్యే అయ్యాక బ్రహ్మాండమైన రోడ్డు, డ్రైనేజీ మంచి నీటి సదుపాయం, ఇంటి నంబర్ కేటాయించి మైసయ్యనగర్‌ను అభివృద్ధి దిశగా తీసుకొని పోయమన్నారు. గతంలో నాకు పాఠశాల కమ్యూనిటి హాల్ కావాలని కోరడం జరిగిందని అతి త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నంత కాలం మైసయ్య నగర్ కాలనీ ప్రజల ఇండ్లకు ఎలాంటి సమస్యను రానివ్వని ఎమ్మెల్యే తెలిపారు. నాడు ఈ నీటి నిల్వ వుండే చోట గుడిసెలు వేసుకున్నారని ఆగర్తల నుండి నీరు వస్తే మైసయ్య నగర్, బీసీ హాస్టల్ లైన్ విశ్వనాథ కాలనీతో పాటు ఇతర కాలనీలు పూర్తిగా మునిగి ప్రజలు స్థానిక పాఠశాలలో తలదాచుకుంటూ గత పాలకులు నాలుగు రోజుల బెడ్‌షీట్లు, రగ్గులు ఇచ్చి ఎంతో సాయం చేసినట్టు ప్రజల అపదనంత తీర్చినిట్లు ఫోటోలు దిగి పేపర్లో ఎపించుకొని వెళ్లిపోయారు. తప్ప పరిష్కారం చూపలేదన్నారు. కానీ తాను మేయర్, ఎమ్మెల్యే అయ్యాక మైసయ్యనగర్‌తో పాటు ఇతర కాలనీలు మునగకూడదు ప్రజలు ఇబ్బంది పడకూడదని అని శాశ్వత పరిష్కారం దిశగా 43 కోట్లతో అగర్తాల నుండి వచ్చే నీటికి మైసయ్యగనర్ మునగకుండా డ్రైనేజి చేశామని తెలిపారు. గతంలో గుడిసె వాసుల కోసం తాను అసెంబ్లీ వేదికగా మాట్లాడటం జరిగిందని ప్రజలకు అసెంబ్లీలో మాట్లాడిన వీడియోను ఎమ్మెల్యే ప్రజలకు చూపించారు. నియోజకవర్గ అభివృద్ధి, పేద ప్రజల అభ్యున్నతే ద్యేయంగా జీవిస్తున్నాని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, బోగి సురేష్, వల్లం రవి, మర్రి శ్రీను, దుబ్బ శ్రీనివాస్, డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## మండలంలో పెరుగుతున్న బలగం సినిమా క్రేజ్



ఎల్కతుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 8:

మండల పరిధిలోని వివిధ గ్రామాలు యువజన సంఘాల నాయకులు రాజకీయ నాయకులు సర్పంచుల అధ్వర్యంలో రాత్రి వేళల్లో బలగం సినిమాను ఉచితంగా ఎలాంటి రుసుము లేకుండా ప్రజలకు సినిమాను ప్రదిర్శిస్తున్నారు. వృద్దులు యువకులు ప్రజలు తండోప తండాలుగా తరలి వస్తూ బలగం సినమాని చూస్తున్నారు. సినిమా చూడగానే అన్న తమ్ముల్లు అక్కా చెల్లెల్లు కుటుంబ సభ్యులు గుర్తుకు వస్తున్నారని సనిమా చూసిన వారు తెలుపుతున్నారు. సినిమాను గోపాల్‌పూర్, దామెర, సూరారం గ్రామాల్లో ప్రస్తుతం గ్రామ పంచాయితీ ఆదీనంలో సినిమాను ప్రదర్శింప చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ రవిందర్ రెడ్డి, కర్రు సాంబమూర్తి గౌడ్, మాచిపెడ్డి భాస్కర్ రావులు ఈ సంధర్భంగా తెలిపారు.

# రాష్ట్ర విభజన హామీలు నెరవేర్చాలి

హసన్‌పర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 8:

రాష్ట్ర విభజన సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని మండలంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రబం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ రాష్ట్ర విభజన సమయం లో ఆనేక హామీలు ఇచ్చి ఆమలు చేయలేదని అలాగే కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణి బొగ్గు గనుల వేలం, ఎన్టీ పీసీ విద్యుత్ కేంద్రంను, హార్టికల్చర్ యూనివర్సిటీ లను ఒక్కొక్కటి ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు కట్ట బెట్టెందుకు కుట్ర పన్నుతుందని అన్నారు. కాజిపేట రైల్వే కోచ్ ప్యాక్టరీ ఊసే ఎత్తడం లేదని ఇలాంటి నిరంకుశ కేంద్ర ప్రభుత్వంవల్ల పేద మధ్య తరగతి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పేదల గురించి అలోచించి ఇచ్చిన హామీలు అమలు చెయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఈర్ల సురేందర్, ముక్కెర శ్రీధర్, గోల్కొండ శివ, నాంపల్లి మౌనిక, ఎండీ.అనిఫా, అజీమా, లోకిని శ్రీను, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, కిరణ్, ఎల్కటి మౌనిక, వెగిలి, లత రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## మిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

కమలాపూర్, ప్రభాతవార్త ఏప్రిల్ 8:

కమలాపూర్ మండల కేంద్రంలో శ్రీ సీతారామచంద్రస్వామి రథోత్సవ సందర్భంగా మిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కుర్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగిల్ విండో డైరెక్టర్, హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తక్కల్లపల్లి సత్యనారాయణ రావు, మెండు రమేష్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొనిశెట్టి మునీందర్, కన్నూరి సంపత్ కుమార్ చారి సమక్షంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర యూత్ అధ్యక్షుడు కన్నూరు శ్రధర్ చారి, ఉపాధ్యక్షులు బొజ్జం ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి చందనాల నాగరాజు, కార్యదర్శి నాగరాజు, కోశాధికారి అనిల్, గౌరవ అధ్యక్షులు శ్రీకాంత్, మిత్ర యూత్ అసోసియేషన్ సభ్యులు అరుణ్, రాజేందర్, రాజేష్, సాయి వర్మ, తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రమే రైతన్న రుణాలు మాఫీ చేయాలి

ఖిలా వరంగల్, ఏప్రిల్08, ప్రభాతవార్త

కేంద్రప్రభుత్వం రైతురుణమాఫీ చేయాలని జిల్లా కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి బెడద వీరన్న అన్నారు. శనివారం కాంగ్రెస్‌పార్టీ కిసాన్‌సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డిల ఆదేశానుసారం కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం ఎంతోమంది బడా కార్పొరేట్ వ్యాపారులకు రుణాలు మాఫీ చేసిన విధంగా మనకు అన్నంపెట్టే రైతన్నలకు కూడా రుణాలు మాఫీ చేయాలని ఇచ్చిన పిలుపుమేరకు ఖిలావరంగల్ మండల అధ్యక్షుడు ఎసిరెడ్డి ప్రభాకర్ ఆధ్వర్యంలో పోస్టుకార్డులను రాసి పోస్టాఫీస్‌లో పోస్ట్‌చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.






# తెలంగాణపై వివక్ష చూపుతున్న కేంద్రప్రభుత్వం

**- ఇన్‌చార్జి ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎమ్మెల్యే రాజయ్య**




**జఫర్‌గడ్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**

కేంద్రంలో అధకారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై వివక్షత చూపుతుందని అభివృద్ధిని అడ్డుకుంటుందని ఇన్‌చార్జి ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. శనివారం మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో వారు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో, సంక్షేమంలో దూసుకపోతుందని, అభివృద్ధికి ఏమాత్రం కేంద్ర ప్రభుత్వం సహకరించడంలేదన్నారు. ఈ తరుణంలోకాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓటు వేస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యకర్తలే టీఆర్ఎస్ పార్టీకి కొండంత అండ అని కలిసికట్టుగా పార్టీని కాపాడుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచానచరు. టీఆర్ఎస్‌పార్టీ అధికారంలో వచ్చాక తెలంగాణలో సంక్షేమ ఫలాలు ప్రతీ ఒక్క కుటుంబానికి ఏదో ఒక రూపంలో అందుతుందని అన్నారు. కలిసిమెలసి ఉంటు పార్టీ అభివృద్ధికి కృషిచేసినందుకే ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేదింటి ఆడపిల్లలను అక్కున చేర్చుకోవడమే కాకుండా వారి పెళ్లిళ్ళకు సీఎం కేసీఆర్ కానుకగా అందించే కల్యాణ లక్ష్మీ, షాదిముబారక్ పథకాల అమలు గులాబీజెండా ఎగురుతున్న తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నదని ప్రతీ ఒక్కరు గుర్తించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక్కొక్కటిగా ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వ సంస్థలను కట్టబెడుతుందని విమర్శించారు. బీజేపీ మాయమాటలు విని ప్రజలు మోసపోవద్దని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, ఎంపీపీ సుదర్శన్, జడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, వైస్ ఎంపీపీ కడారి కనకయ్య, రైతుబంధు మండల కోఆర్డినేటర్ కడారి శంకర్, సర్పంచ్ తాటికాయల అశోక్, పొన్నాల జ్యోతి, నాగరాజు, నరేష్, నీరజారెడ్డి, ఇల్లందుల కుమార్, గ్రామశాఖ అధ్యక్షులు ఎర్ర నరేష్ పాల్గొన్నారు.

# టెన్త్ పరీక్షాకేంద్రాలను సందర్శించిన వెస్ట్‌జోన్ డీసీపీ



**జనగామ టౌన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలోని సోషల్‌వెల్ఫేర్, సెయింట్ మేరీస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను వరంగల్ సీపీ ఆదేశాల మేరకు శనివారం వెస్ట్‌జోన్ డీసీపీ పి.సీతారాం ఏసీపీ దేవేందర్‌తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా డీసీపీ సీతారాం మాట్లాడుతూ పరీక్షాకేంద్రం వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు సలహాలు తెలియ చేశారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో 144సెక్షన్ విధించడం జరిగిందని, పరీక్షలు జరిగే సమయంలో నలుగురు కానీ అంత కంటే ఎక్కువమంది గుమికూడి ఉండవద్దని డీసీపీ సూచించారు. పరీక్షా కేంద్రంలోకి ఇన్విజిలేటర్లు, పోలీసు అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించే ఇతర అధికారులు ఎవరూ కూడా సెల్‌ఫోన్ తీసుకుని వెళ్లవద్దని సూచించారు. ప్రతీ పోలీస్‌స్టేషన్‌నుంచి ఎస్కార్ట్ ద్వారా పరీక్షా కేంద్రాలు పేపర్ తీసుకుని వెళ్లాలని, పరీక్ష పూరయిన తరువాత పోస్టాపీస్ వరకు ఎస్కార్ట్‌గా వెళ్లాలని పోలీస్ అధికారులు, సిబ్బందికి సూచించారు. పరీక్షా కేంద్రంలోకి వెళ్లేముందు గేట్‌వద్ద తనిఖీలు నిర్వహించాలన్నారు. విధులపట్ల అలసత్వం వహించవద్దని ఈసందర్భంగా ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో నర్మెట సీఐ నాగబాబు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మశాలీలు ఐకమత్యంతో ముందుకెళ్లాలి



**రఘునాథపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**

చేనేత కార్మికులు పద్మశాలి కులస్తులు ఐకమత్యంతో మరింత ముందుకెళ్లాలని, ప్రతీ ఒక్కరు సభ్యత్వనమోదు కలిగి ఉండాలని జనగామ జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షులు కార్యదర్శి వేముల బాలరాజు పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిలా నాయకులు కర్మికొండ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా వారు మాట్లాడుతూ తెలంగాణ పద్మశాలీ కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలీ సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని వారు తెలిపారు. పద్మశాలీలు రానున్నరోజుల్లో రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని కోరారు. త్వరలో రాష్ట్ర కమిటీ ఎన్నికలు ఉన్నాయని వారు తెలిపారు. జనగామ జిల్లా వ్యాప్తంగా ప్రతీ మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వారు వివరించారు. రానున్న రోజుల్లో అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలీ కులస్తులు అధిక ప్రాముక్యత కల్పించాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో దోర్నాల వెంకటేశ్వర్లు, జిల్లా మీడియా ఇన్‌చార్జి కృష్ణమూర్తి, జిల్లా సలహాదారులు బోగ రాందయాకర్, కౌన్సిలం నాగరాజు, భిక్షపతి, బాలరాజు, కృష్ణమూరినత, నగేష్, ప్రదీప్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇద్దరు వ్యక్తులపై కేసునమోదు



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**

వ్యక్తి కాలికి పత్తికట్టి నిప్పంటించిన సంఘటన స్టేషన్‌ఘన్‌పూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో శనివారం వెలుగులోకి వచ్చింది. సీఐ రాఘవేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తపల్లి గ్రామానికిచెందిన గట్టు మనుష్ అతని స్నేహితుడు సంతోష్ తేజ మరికొందరితో కలిసి శుక్రవారం మధ్యాహ్నం పాఠశాల ఆవరణలో క్రికెట్ ఆడుతున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు తొట్టె రాజు, ఏనుముల అభినవ్‌లు గట్టు మనుష్ వద్దకు వచ్చి తన స్నేహితుడైన సంతోష్ తేజను కొట్టాలని అడుగగా అందుకు మనుష్ అంగీకరించకపోవడంతో ఆగ్రహించిన రాజు, అభినవ్ మనుష్‌ను స్కూల్‌లోకి తీసుకెళ్లి అందులో ఉన్నటువంటి దూదిని మనుష్ కాలికి కట్టి అగ్గిపుల్లతో అంటించారన్నారు. శనివారం బాధితుడి తండ్రి గట్టు సతీష్ ఫిర్యాదు మేరకు తొట్టెరాజు, ఎనుముల అభినవ్‌లపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## పది పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఏసీపీ

**రఘునాథపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**



వరంగల్ సీపీ ఆదేశాల మేరకు పదవ తరగతి పరీక్షా కేంద్రాల బందోబస్తును పర్యవేక్షించిన ఘన్‌పూర్ ఏసీపీ డి.రఘుచందర్ రఘునాథపల్లిలో శనివారం మండలంలోని వెల్ది మోడల్‌స్కూల్, రఘునాథపల్లి, నిడిగొండ హైస్కూల్‌ను సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా పరీక్షాకేంద్రం వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు సలహాలు తెలియ చేశారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో 144సెక్షన్ విధించడం జరిగిందని, పరీక్షలు జరిగే సమయంలో నలుగురు కానీ అంతకంటే ఎక్కువమంది గుమికూడి ఉండవద్దని డీసీపీ సూచించారు. పరీక్షా కేంద్రంలోకి ఇన్విజిలేటర్లు, పోలీసు అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించే ఇతర అధికారులు ఎవరూ కూడా సెల్‌ఫోన్ తీసుకుని వెళ్లవద్దని సూచించారు. ప్రతీ పోలీస్‌స్టేషన్‌నుంచి ఎస్కార్ట్ ద్వారా పరీక్షా కేంద్రాలు పేపర్ తీసుకుని వెళ్లాలని, పరీక్ష పూర్తయిన తరువాత పోస్టాపీస్ వరకు ఎస్కార్ట్‌గా వెళ్లాలని పోలీస్ అధికారులు, సిబ్బందికి సూచించారు. పరీక్షా కేంద్రంలోకి వెళ్లేముందు గేట్‌వద్ద తనిఖీలు నిర్వహించాలన్నారు. విధులపట్ల అలసత్వం వహించవద్దని ఈసందర్భంగా ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో రఘునాథపల్లి ఎస్ఐ వీరేందర్, బందోబస్తు సిబ్బందిహెడ్ కానిస్టేబుల్ మహ్మద్ మోహినుద్దీన్, నవీన్ పాల్గొన్నారు.

## విభజన హామీలను అమలు చేయాలి




**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**

ప్రధాని నరేంద్రమోడీ హైదరాబాద్‌కు వస్తున్న సందర్భంగా రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు ఇచ్చిన విభజన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి, తోట రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భవించి ఎనిమిదేళ్లు గడిచినా విభజన హామీ ఒక్కటి కూడా నెరవేర్చలేదని అన్నారు. కాజీపేటలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన యూనివర్శిటీ బయ్యారంలో ఉక్కుఫ్యాక్టరీ తదితర హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సింగరేని బొగ్గుపరిశ్రమను ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచనను ఉపసంహరించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి సముద్రాల రాజు, సీపీఐ సోషల్ మీడియా కన్వీనర్ ఎండి.యూనస్, ఎండి.రహమతుల్లా, బి.యాదగిరి, నాగరాజు,ఎల్లయ్య పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి దాతల విరాళాలు

**- రూ.ఒకలక్ష అందించిన ఏల సోమసుందర్**

**-రూ.50వేలు అందించిన బుక్కరామయ్య**



**దేవరుప్పుల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని ప్రధాన చౌరస్తా ధర్మాపురం రోడ్డుమధ్యలో విగ్రహ నిర్మాణం సభ్యులు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇందుకు గాను తెలంగాణ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీ రాజ్, గ్రామీణ మంచినీటి సరఫరా శాక మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని అందచేయనున్నారు. అందులో భాగంగానే విగ్రహ నిర్మాణానికి దాతలు ఇప్పటికే ముందుకు వస్తుండడంతో దేవరుప్పుల మండలకేంద్రానికిచెందిన ఏల సోమసుందర్ ఒకలక్ష రూపాయలు, బుక్క రామయ్య రూ.50వేలు విగ్రహ నిర్మాణ సభ్యులకు అందచేశారు. కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్ఠ కమిటీ సభ్యులు జోగు సోమనర్సయ్య, భాషిపాక యాదగిరి, చింత పరుశరాములు, జోగు ఐలయ్య, భాషిపాక ఎల్లేశ్, ఉప్పుల పరుశరాములు, ఉప్పుల సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.

# రజకవృత్తిదారుల సంఘం మహాసభను జయప్రదం చేయండి

**పాలకుర్తి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** ఈనెల 29, 30వ తేదీలలోజనగామలో జరిగే తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆశయ్య అన్నారు. శనివారం మండలకేంద్రంలో రజక కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ సమావేశానికి చిట్యాల సమ్మయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఆశయ్యహాజరై కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజకులకు రాష్ట్ర ప్రభుత్వం రుణాలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. 50ఏళ్ల నిండిన రజక వృత్తిదారులకు పెన్షన్ పథకంఏర్పాటు చేయాలని సామాజిక వివక్షత నుంచి కాపాడడానికి రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని డిమాండ్‌చేశారు. చిట్యాల ఐలమ్మ పేరుతో పాలకుర్తిలో స్మారక స్మృతివనంకు ఐదు ఎకరాల భూమి కేటాయించాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మదార్, చిట్యాల సోమన్న, చిట్యాల రామచంద్రం, భూమరంగయ్య, మంజుల, లొంక ఐలయ్య, లింగయ్య, రమేష్‌నారాయణ, గురువయ్య, నాగరాజు, యాకస్వామి,ఉపేందర్, ఎల్లయ్య, పాపయ్య, శ్రీను, కొండయ్య, చంద్రయ్య, మధు పాల్గొన్నారు.

# శ్రీకనకదుర్గా ఆలయ విగ్రహ ప్రతిష్ఠ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** మండలంలోని తాటికొండ గ్రామంలో ఈనెల 30నుంచి మే 5వ తేదీ వరకు జరిగే శ్రీ కనకదుర్గా అమ్మవారి నూతన ఆలయ విగ్రహ యంత్రశిఖర ప్రతిష్ఠ మహోత్సవ వాల్‌పోస్టర్‌ను గ్రామసర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలను ఆతల్లి చల్లగా చూడాలని ఒక పండుగ వాతావరణంలో వారం రోజుల పాటు నిర్వహించే ఈ మహోత్సవ కార్యక్రమంలో గ్రామస్తులందరు పాల్గొని ఆ తల్లి కృపకు పాత్రులు కావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డుసభ్యులు శ్రీకనకదుర్గా అమ్మవారి ఆలయ ధర్మకర్తలు, కులసంఘాల పెద్దలు, పార్టీ నాయకులు, గ్రామపెద్దలు యూత్‌నాయకులు, గ్రామ కారోబార్ ఎండి.సలీమ్ గ్రామసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** మండలంలోని తాట ికొండ గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారపాక ఆనందం(56) శుక్రవారం సాయంత్రం మృతి చెందగా శనివారం జిల్లాస్టాండింగ్ చైర్మన్ మారపాక రవి సందర్శించి ఆనందం పార్థీవదేహానికి నివాళులర్పించారు. అనం తరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థికసాయం అందచేశారు. అదేవిధగా వైస్ ఎంపీపీ చల్లాసుధీర్‌రెడ్డి ఆనందంకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, కొత్తపల్లి సరపంచ్ గోవిందు ఆనందం, వార్డుసభ్యులు గ్రామశాఖ అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్, గ్రామశాఖ సెక్రటరీ మారపాక జోజి, ఎస్సీసెల్ అధ్యక్షులు మారపాకశ్రీధర్, బాణాలు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ బ్యాటరీ దొంగల అరెస్ట్

**పాలకుర్తి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** సోలార్ బ్యాటరీ చోరీకి పాల్పడుతున్న దొంగలను అరెస్టు చేసినట్లు శనివారం ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలకేంద్రానికి చెందిన గుంజే శ్రీకాంత్, అలకుంట్ల రమేష్, గుంజె శంకర్ ముగ్గురు నిందితులు ఒక గ్రూపుగా ఏర్పడి ఉచితంగా డబ్బులుపొందడానికి గ్రామంలో ఉన్న సోలార్‌లైట్లు భిగించి ఉన్న బ్యాటరీలను ఎత్తుకెళ్లి అమ్ముకున్నట్లయితే డబ్బులు సులభంగా వస్తాయని పథకం రచించి అనుకున్నట్లుగానే ఎవరూ లేని సమయంలో రోడ్డుపక్కన ఉన్న విద్యుత్ స్తంభాలకు భిగించి ఉన్న సోలార్ బ్యాటరీలను తొలగించి తీసుకుని పోయి అమ్ముకునే వారని తెలిపారు. సోలార్ బ్యాటరీలు అమ్మే క్రమంలో శనివారం పాలకుర్తి పోలీసులు వారిని పట్టుకుని వారివద్దనుంచి బ్యాటరీలను రికవరీ చేసి వారిని రిమాండ్‌కు తరలించడం జరిగిందని తెలిపారు.

## పాలకుర్తి వార్త

# శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారి వారకళ్యాణం



**చిల్పూర్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారి వారకళ్యాణంను శనివారం చిల్పూర్‌గుట్ట దేవాలయంలో అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారి దర్శనానికి అధికసంఖ్యలో భక్తులు, గ్రామస్థులు పాల్గొని కళ్యాణంను తిలకించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ఎన్.వెంకట్రావు, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కమిటీ సభ్యులు చిల్పూర్ మండల ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత బాలరాజు, గ్రామసర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, ఉపసర్పంచ్ పిట్టల మహేందర్, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. స్వామివారి కళ్యాణం అనంతరం చాగల్ గ్రామానికి చెందిన అన్నదాతలు కుందూర్ శ్రీనివాస్‌రెడ్డి-శోభ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# మోడీ బహిరంగ సభకు తరలివెళ్లిన బీజేపీ నాయకులు

**పాలకుర్తి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్‌లో జరిగే ప్రధాని నరేంద్రమోడీ బహిరంగ సభకు శనివారం మండలంలోని బీజేపీ శ్రేణులు తరలివెళ్లారు. ఈసందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ మాట్లాడుతూ తెలంగాణకు దాదాపు 12వేల కోట్ల రూపాయల నిధులను విడుదల చేసీ శనివారం శంకుస్థాపనలు చేస్తున్నారని ఆయన తెలిపారు. సభకు తరలివెళ్లిన వారిలో పార్టీ మండలశాఖ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, నాయకులు నిరంజన్‌రెడినడ, మారంరవికుమార్, రామారావు, పెనుగొండ సోమేశ్వర్, దుంపల సంపత్, మహేందర్, రవి, అనిల్, ప్రశాంత్, నవీన్, శ్రావణ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# కోఆర్డినేటర్‌గా నియమించినందున ధన్యవాదాలుతెలిపిన కొత్తపల్లి అభినాష్



**జనగామ టౌన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** ఈనెల 11న మహాత్మా జ్యోతి రావుపూలే 197వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే జయంతి ఉత్సవాల కమిటీలో కోఆరి నేటర్‌గా బీసీ నేత కొత్తపల్లి అభినాష్‌ను నియమించడంపట్ల ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ పేద నాయిబ్రాహ్మణ మంగళ సామాజిక వర్గానికి చెందిన తనకు ఈ గొప్ప అవకాశం కల్పించినందుకు గాను సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, గంగుల కమలాకర్, బీసీ కమిషన్‌సభ్యులు కిషోర్‌కుమార్, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేశారు.

# ఏఐటియుసి ఆద్వర్యంలో గనుల వద్ద నిరసన

*భూపాలపల్లి, ఎప్రిల్08, ప్రభాతవార్త*



ప్రధానమంత్రి నరేంద్రమోడి తెలంగాణ పర్యటనలో భాగంగా సింగరేణి వ్యాప్తంగా ఏఐటియుసి ఆద్వర్యంలో నిరసన కార్యక్రమంను నిర్వహించారు. భూపాలపల్లి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద ఏఐటియుసి ఆద్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బ్రాంచీ నాయకులు మాట్లాడుతూ బొగ్గు గనుల ప్రవేటీకరణను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని, పోరాడి సాధించుకున్న నల్ల చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను కాలరాయటం జరిగిందన్నారు. 11వ వేజ్‌బోర్డు అమలు విషయంలో జాప్యం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్రాంచీ కమిటీ మెంబర్ జి శ్రీనివాస్, ఎం విజేందర్, ఎండి. ఆసీఫ్‌పాష, చంద్రమౌళి, రాంచందర్, పి నారాయణ, నవీన్, ఫిట్ కార్యదర్శి దోర్నాల తిరుపతినవీన్‌కుమార్, మల్లిఖార్జున్‌రావు, రాయగట్టు, ప్రభాకర్, సాంబయ్య, సత్తి, నాగేంద్రబాబు, సతీష్, రమేష్, శ్రీనివాస్, బండారి శ్రీను, అశోక్, వీరన్న, రాజేందర్, మదుసూదన్, రాంచందర్, ఉపేందర్, శ్రావన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## విభజన హామీలను నెరవేర్చని మోడీ

*భూపాలపల్లి, ఎప్రిల్08, ప్రభాతవార్త*




విభజన హామీలు నెరవేర్చకుండా దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలను మోసం చేస్తున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్యాతరాజు సతీష్, సోతుకు ప్రవీణ్ ఆరోపించారు. శనివారం ప్రధాని హైదరాబాద్ వస్తున్న సందర్భంగా శనివారం జయశంకర్ భూపాలపల్లి విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విభజన సమయంలో ఇచ్చిన బయ్యారం ఉక్కు ప్యాక్టరీ, రైల్వే కోచ్ ఫ్యాక్టరి, గిరిజన విశ్వవిద్యాలయం హామీలను అమలు చేయలేదని అన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, ప్రతి రైతు ఖాతాలో 15 లక్షల నగదు, నల్లదనం వెలికితీత, వందరోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేపట్టలేదన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలి మతతత్వంను రెచ్చగొట్టే విధంగా రాజకీయ లబ్ధికి పాకులాడుతున్నారని అన్నారు. ధరలు, దారిద్ర్యం, ఆకలి పెరిగిపోయాయని మాట తప్పిన మోడీ గద్దె దిగాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కొరిమి సుగుణ, వేముల శ్రీకాంత్, నేరేళ్ల జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ ఆఫీసర్లు అరెస్టు చేయాలి

**-ఎంఆర్‌పిఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ**

*టేకుమట్ల, ఏప్రిల్ 08, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహర్ మండల్ ఎడ్లపల్లి గ్రామానికి చెందిన భూక్య రాజునాయక్ మృతికి కారణమైన ఫారెస్ట్ అధికారులను వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య మాదిగ డిమాండ్ చేశారు. టేకుమట్ల మండలంలో ఎమ్మార్పీఎస్ టిఎస్ మండల అధ్యక్షుడు రేణుకుంట్ల రాము మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాటాడుతూ అటవి శాఖ అధికారుల వేదింపులు తాళలేక మనోవేదనకు గురై మృతి చెందాడని అన్నారు. 2006 అటవి చట్టం ప్రకారం అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వం జారీ చేసిన హక్కు పత్రాలు ఉన్నప్పటి అటవీశాఖ అధికారులు హక్కు పత్రాలు దిక్కరించి రాజు నాయక్‌ను గత 15 సంవత్సరాలుగా నానా ఇబ్బందులకు గురి చేస్తూ పంట చెళ్లను నాశనం చేస్తూ ఫారెస్ట్ ఆపీసర్లు వేధింపులక గురి చేసారని తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడని ప్రాణాపాయం తప్పిన ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలోని ఎస్టీ కమిషన్కు సైతం ఫిర్యాదు చేయగా మరోసారి ఫారెస్ట్ అధికారులు మళ్లీ భూమి సాగు చేయకూడదని బెదిరించడం జరిగిందని క్రమంలో మనోవేదనకు గురైన రాజు గుండె ఆగి మృతి చెందాడని ఆవేదన వ్యక్తం చేశారు. రాజు నాయక్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మారపెల్లి రాయకొముురు, అంబాల ఆనందం తదితరులు పాల్గొన్నారు.



## పుట్ట మధు పాలకుడు కాదు ప్రజా సేవకుడు

**-బిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు**

**-గుమ్మళ్లపల్లి గ్రామస్థులతో మాట ముచ్చట**

*కాటారం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త*



బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు పాలకుడు కాదని, ప్రజా సేవకుడని బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు అన్నారు. మండలంలోని గుమ్మళ్లపల్లి గ్రామంలో ప్రజలతో కలిసి మాట ముచ్చట కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు మాట ముచ్చట కార్యక్రమం ద్వారా తీసుకెళ్తున్నట్లు భూపెల్లి రాజు వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధును గెలిపించుకొని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా మార్చుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగొండ రాజేంద్ర ప్రసాద్, గ్రామశాఖ అధ్యక్షుడు, నాయకులు సురేందర్ రెడ్డి, కంకనాల మహేష్, సుమన్, శివశంకర్, పోచిరెడ్డి, మోహన్ రెడ్డి, వెంకటస్వామి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యా సదస్సును విజయవంతం చేయాలి

*భూపాలపల్లిరూరల్, ఎప్రిల్08, ప్రభాతవార్త*



12న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజి ఆవరణలో నూతన జాతీయ విద్యా విధానంపై సదస్సు నిర్వహించటం జరుగుతుందని విద్యా పరిరక్షణ కమిటి వెల్లడించింది. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శనివారం స్టీరింగ్ కమిటి సమావేశం డీఈఓ కార్యాలయం వద్ద సన్మాహక కమిటీ సమావేశం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా అఖిల భారత విద్యాహక్కుల వేదిక అద్యక్ష వర్గ సభ్యులైన డి రమేష్ పట్నాయక్ హాజరు అవుతున్నట్లు తెలిపారు. ఈనెల 12న జరిగే సదస్సును విజయవంతం చేయాలని స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం రాజ మల్లయ్య, పి రమణారెడ్డి, ప్రవీణ్‌కుమార్, సేవానాయక్, తిరుపతి కోరారు.

# ప్రభుత్వ సంక్షేమ పధకాలను సద్వినియోగం చేసుకోవాలి

*భూపాలపల్లిరూరల్, ఎప్రిల్08, ప్రభాతవార్త*



కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పధకాలను సద్వినియోగం చేసుకోవలని ఓబీసీ మోర్చా జిల్లా అద్యక్షుడు దొంగల రాజేందర్ అన్నారు. భూపాలపల్లి మండలంలోని కమలాపూర్, రాంపూర్, దూదేకూలపల్లి, దీక్షకుంట, గొల్లబుద్దారం, పంబాపూర్ గ్రామాల్లో శనివారం పల్లెపల్లెకు ఓబీసీ...ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడి ప్రభుత్వం అనేక సబ్సిడి పధకాలను అమలు చేస్తుండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తాము అమలు చేస్తున్నట్లు ప్రచారం చేస్తుందని, నిధులు విడుదల చేసేదే కేంద్ర ప్రభుత్వం కాగా పధకాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ రాష్ట్ర అద్యక్షుడు బండి సంజయ్‌ను అక్రమంగా అరెస్ట్ చేసి తప్పుడు కేసులను బనాయించిందని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలను నిలదీస్తున్నందున అక్రమ అరెస్టలకు పాల్పడిందని అన్నారు. నాయకులు బట్టు రవి, కంబాల రాజయ్య, మందల రఘునాధరెడ్డి, సూర మహిపాల్, నాంపల్లి కుమార్, గంగాధర సమ్మయ్య, తాండ్ర హరీష్, శివనాత్రి వేణు, నీలాల నరసయ్య, గాదం దేవేందర్, బెల్లంకొండ గోపి, అప్పల వీరయ్య, లకావత్ రఘురాం తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ టిపి మండల అధ్యక్షుడుగా నరేష్

*భూపాలపల్లిరూరల్, ఎప్రిల్08, ప్రభాతవార్త*





వైఎస్సార్‌టీపీ భూపాలపల్లి మండల అధ్యక్షుడుగా విజయగిరి నరేష్, జిల్లా ప్రోగ్రాం కమిటి అధ్యక్షుడుగా పార్నంది క్రాంతిలను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్‌టీపీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు వెల్లడించారు.

## ఆలయ నిర్మాణానికి ఆర్థికసాయం



**కురవి, ఏప్రిల్08, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని చెరువుకట్టమీద నిర్మిస్తున్న గంగమ్మతల్లి ఆలయ నిర్మాణానికి రూ.51వేలు ఆర్థికసాయం చేసినట్లు కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు వద్దుల మహేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. గంగమ్మతల్లి ఆశీర్వాదం మండల ప్రజలకు ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల దీవెనలతో రాబోయె ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీని గెలిపించి మరెన్నో సేవా కార్యక్రమాలకు తొడుగా ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ బాధ్యులు ఆలయ నిర్మాణానికి సహాయం చేసిన మహేందర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## న్యాయం చేయాలి

### -డోర్నకల్ వైద్యుడు వేణుమాధవ్‌రావు ఆవేదన

**డోర్నకల్, ఏప్రిల్08, ప్రభాతవార్త**



విధి నిర్వహణలో తాను డిప్యూటిడియంహెచ్‌వో ఉమాగౌరీ వలన ఎంతో వేదనకుకు గురవుతున్నానని తనకు న్యాయం చేయాలని డోర్నకల్ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి వేణుమాధవ్‌రావు కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. తనకు బాధ్యతలు అప్పగించమని అడిగినందుకు ఉమాగౌరీ అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. ఇటీవల డిఎం అండ్ హెచ్‌వో కార్యాలయంలో అధికారుల ముందే నువ్వు నీ బతుకెంతా అంటూ తీవ్రంగా అవమానించిందని వాపోయారు. విదుల్లో చేరి మూడు నెలలు అవుతున్నా ఇంతవరకు సిటిసిమీద సంతకం కూడా చేయలేదన్నారు. ఇంతవరకు జీతం కూడా ఇవ్వలేదని ఇవ్వాలని ప్రశ్నించగా ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ వేదిస్తుందని తెలిపారు. డిడిఓ బాధ్యతలు తన వద్దే అంటిపెట్టుకొని డబ్బులు అనుభవించాలని చూస్తుందని ఆరోపించారు. 8 పిహెచ్‌సిలకు డ్రాయింగ్ అధికారిగా ఉందని ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి తనకు న్యాయం చేయాలని కోరారు.

***డిప్యూటి డియంహెచ్‌వో ఉమాగౌరీ వివరణ:*** వైద్యుడు వేణుమాధవ్‌రావువిధులు సక్రమంగా నిర్వహించకపోవడం, జీతానికి సంబందించి నకిలీ పత్రాలు సమర్పించడం వలన మెమో జారీచేసినట్లు పెర్కొన్నారు. సిబ్బందితో దురుసుగా ప్రవర్తిస్తాడని, అతన్ని డియంహెచ్‌వో కార్యాలయానికి సరెండర్ చేసినట్లు తెలిపారు.

## మోడీ గో బ్యాక్: ప్రజాపంథా నిరసన




**బయ్యారం, ఏప్రిల్08, ప్రభాతవార్త**

దేశ ప్రధాని నరేంద్రమోడీ హైద్రాబాద్ వచ్చిన సందర్భంగా తెలంగాణ విభజనచట్టంలో బయ్యారం ఉక్కుపరిశ్రమ అమలుచేయని మోడీ గో బ్యాక్ అంటూ శనివారం సిపిఐ(ఎం.ఎల్)ప్రజాపంథ బయ్యారం సంయుక్త మండలాల ఆధ్వర్యంలో రోడ్డుపై ప్లేకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి మాట్లాడుతూ.. విభజన చట్టంలో భాగంగా ఆంద్రాకు పొలవరం ప్రాజెక్టు ఇచ్చి తెలంగాణకు మాత్రం బయ్యారం ఉక్కుపరిశ్రమ ఇవ్వలేదని మోడీ ప్రభుత్వం తెలంగాణపై సవతితల్లి ప్రేమ చూపిస్తుందని ఆరోపించారు. విభజనచట్టంలోని బయ్యారం ఉక్కుపరిశ్రమ, కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ తదితర హామీలను తుంగలొ తొక్కి ఈరోజు హైద్రాబాద్‌లో మాకు అవకాశం ఇవ్వండంటూ మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి జగ్గన్న, సంయుక్త మండలకార్యదర్శి బిల్లకంటి సూర్యం, సభ్యులు లచ్చన్న, భద్రయ్య, ధనుంజయ, ఎస్‌కె జానీ, గుట్టయ్య, వెంకన్న, అప్పయ్య, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## రవీందర్‌కు నివాళులు అర్పించిన టిడిపి నాయకులు



**మహబూబాబాద్, ఏప్రిల్08, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు బంక రవీందర్ గుండెపోటుతో మరణించగా శనివారం మహబూబాబాద్ టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు నాయకులతో కలసి మృతునికి నివాళులు అర్పించిన ఆయన కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రవీందర్ క్రమశిక్షణ కలిగిన నాయకుడని, అతను అందరితో కలసిమెలసి ఉండేవాడని ఆయన మరణం పార్టీకి తీరని లోటన్నారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని కోరుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఫోన్‌లో కుటుంబ సభ్యులను ఓదార్చి తమ కుటుంబాన్ని అన్నివిదాలుగా ఆదుకుంటామని హామి ఇచ్చారు. ఈ పరామర్శలో రాష్ట్ర పార్టీ నాయకులు ఎండి ఇమామ్, పార్లమెంట్ నాయకులు ప్రేమ్‌చంద్ వ్యాస్, మండలపార్టీ అధ్యక్షుడు కారింగుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి



**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఏప్రిల్08, ప్రభాతవార్త**

అఖిలభాతర రైతుకూలీ సంఘం రాష్ట్ర రెండవ మహాసభలు ఈ నెల 25,26,27 తేదీలలో ఆలేరులో జరుగుతాయని ఈ సభలకు రైతుకూలీలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎఐకెఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య కోరారు. శనివారం జరిగిన సంఘం సమావేశంలో మాట్లాడుతూ.. వ్యవసాయరంగం సంక్షభంలో కురుకపోయిందని, రైతాంగం అప్పుల ఊబిలో చిక్కుకుందని దేశంలో ప్రతి అరగంటకు ఒకరు చొప్పున రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహాసభలలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి రైతుకూలీ ఉద్యమ నిర్మాణానికి కర్తవ్యాలు రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ సభలలో రైతుకూలీలు పాలుపంచుకొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో దేశెట్టి రాంచంద్రయ్య, బూర్క వెంకటయ్య, గుజ్జు దేవేందర్, యాదగిరి, యుగేందర్, సంద వెంకన్న, సోమిరెడ్డి, గజ్జి లింగన్న, కొట్టెం అచ్చున్న, అడ్డూరి వెంకన్న, జగ్గారావు పాల్గొన్నారు.

## 11న జిల్లాస్థాయి వ్యాసరచన,ఉపన్యాస పోటీలు

**మహబూబాబాద్, ఏప్రిల్08, ప్రభాతవార్త**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా యూనివర్సిటీ ఆదేశానుసారం మహబూబాబాద్‌లోని నలంద డిగ్రీ కళాశాలలో 11ఏప్రిల్ 2023 మధ్యాహ్నం 2గంటలకు డిగ్రీ విద్యార్థులకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్-భారత రాజ్యాంగం- నేటి సవాళ్ళు అనే అంశంపై జిల్లాస్థాయి వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు కళాశాల చైర్మన్ నూకల శ్రీరంగారెడ్డి, కరస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ, డైరెక్టర్ డోలి సాధన, ప్రిన్సిపల్ వై.క్రిష్ణప్రసాద్‌లు శనావారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ ఉపన్యాస పోటీలకు నిష్ణాతులైన ప్రభుత్వ ఉద్యోగవేత్తలు జడ్జిలుగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన వారికి ఎక్కువ మొత్తంలో నగదు బహుమతితోపాటు అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని ప్రధానంచేయనున్నట్లు తెలిపారు. పోటీలో పాల్గొనే విద్యార్థులు తమ పేర్లను కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రొగ్రాం అధికారి బుర్ర గోవర్ధన్ నెం.9490116468ను సంప్రదించాలని సూచించారు.



## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## అభినందన సభను విజయవంతం చేయాలి



**మరిపెడ, ఏప్రిల్08, ప్రభాతవార్త**

రాష్ట్ర హకా చైర్మన్ మచ్చ శ్రీనివాసరావు అభినందనసభను విజయవంతం చేయాలని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు తల్లాడ వెంకట రామారావు అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలో ఆర్యవేశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అన్నివర్గాల వారికి సముచిత స్థానం కల్పించడంలో ముందుంటుందని, అందులో భాగంగానే మండలంలోని బుర్హాన్‌పురం గ్రామానికి చెందిన వ్యాపారవేత్త, ఆర్యవేశ్య కులానికి చెందిన మచ్చ శ్రీనివాస్‌ను హకా చైర్మన్‌గా ఎన్నిక చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇంతటి ఘనకీర్తి పొందిన శ్రీనివాస్‌ను తమ సంఘం తరుపున నేడు మరిపెడలో ఒంటికొమ్ము లక్ష్మారెడ్డి గార్డెన్‌లో సత్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రులు నిరంజన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, గంగుల కమలాకర్, సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, తక్కెళ్లపల్లి రవీందర్, ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్, శంకర్‌నాయక్, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, జెడ్పి చైర్మన్ బిందు, జిల్లాకు చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు హాజరవుతున్నట్లు పెర్కొన్నారు. ఈ సత్కార కార్యక్రమానికి కుల,మతాలకు అతీతంగా అందరు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక వ్యాపారస్థులు పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత



**మరిపెడ, ఏప్రిల్08, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పల్లెల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని వ్యవసాయ కేంద్రం సమీపాన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చిన్న పట్టణాలను వేగంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిదులు కేటాయిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. తెలంగాణ ఏర్పడిన తొమ్మిదేళ్ల కాలంలో మరిపెడ విశేషంగా అభివృద్ధి చెందిందన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ తోడ్పాటుతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, డైరెక్టర్ బాలకృష్ణ, కౌన్సిలర్ కిషన్‌నాయక్, నందారపు నగేష్, బొలగాని శ్రీనివాస్, పద్మశాలిసంఘం మండల అధ్యక్షుడు దిగజర్ల శ్రీనివాస్, మండలపార్టీ అధ్యక్షుడు నారెడ్డి సుదర్శన్‌రెడ్డి, దుస్సా నర్సయ్య, బీలునాయక్, పిఎసిఎస్ సీఈవో నరేష్, గొల్కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రూ.25కోట్లతో అభివృద్ధి పనులు

**డోర్నకల్, ఏప్రిల్08, ప్రభాతవార్త**

డోర్నకల్‌లో రూ. 25కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల సిఎం కేసీఆర్ డోర్నకల్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.25కోట్ల నిధులు కేటాయించారన్నారు. వాటితో మున్సిపాలిటీలో ఏఏ అవసరాలు ఉన్నాయో ఒక ప్రణాళిక రూపొందించుకొని వాటికి కేటాయించనున్నట్లు తెలిపారు. మున్సిపాలటీ అయినప్పటి నుండి డోర్నకల్ అభివృద్ధి పథంలో దూసుకపోతుందని అన్నారు. అధికారులు సమయపాలన పాటిస్తూ అభివృద్ధిలో భాగంకావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోతు వీరన్న, వైస్‌చైర్మన్ కోటిలింగం, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్లు పట్టివేత,కేసు నమోదు : ఎస్సై క్రాంతి కిరణ్

నెల్లికుదురు, ఏప్రిల్ 8, (ప్రభాతవార్త)

మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి ఆకేరు వాగు శివారు నుండి అక్రమంగా ఇసుక రవణా చేస్తున్న ఏడు ట్రాక్టర్లపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ...... ఆకేరువాగు పరివాహక రైతుల పిర్యాదు మేరకు తాము ఆకేరువాగులో దాదులు నిర్వహించగా అక్కడ ఉన్నటువంటి 7ట్రాక్టర్లకు పోలీస్ స్టేషన్ తరలించి, సంబంధిత ఏడు ట్రాక్టర్ల యజమానులపై కేసులు నమోదు చేసినట్లు



తెలిపారు. వీరిలో 1) జెల్ల సతీష్ తండ్రి రామచంద్రు బ్రాహ్మణకొత్తపెల్లి 2) ఏర్పుల ప్రభాకర్ తండ్రి మల్లయ్య బ్రాహ్మణకొత్తపెల్లి 3) ధారవత్ బాస్కర్ తండ్రి బాలు చంద్రుతండ శివారు పోలేపల్లి 4)పెరుమాండ్ల చందు తండ్రి యాకయ్య నైనాల 5) జెల్ల సతీష్ తండ్రి రామచంద్రు బ్రాహ్మణకొత్తపెల్లి 6) బొమ్మెనబోయిన సురేష్ బ్రాహ్మణకొత్తపెల్లి 7) బొల్లు లింగమూర్తి బ్రాహ్మణకొత్తపెల్లి అనే ఏడుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

# అద్దె భవనాల్లో ప్రభుత్వ కార్యాలయాలు

**-చిన్న మండలాలకు చిన్నచూపు**

దంతాలపల్లి, ఏప్రిల్ 08, (ప్రభాతవార్త)

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు అయినప్పటికీ నిరుపేదలను ఆదుకునేందుకు బాసటగా ఉండేందుకు చిన్నమండలాలను ఏర్పాటు చేయడం జరిగింది. అట్టి మండలాలు ఏర్పడి ఇప్పటి దాకా అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. గత మూడు నెలల నుండి మండలపరిషత్ కార్యాలయానికి అద్దె చెల్లించలేదని సదరు యజమాని తాళం వేసిన సంఘటన విదితమే. మండలపరిషత్ కార్యాలయంతోపాటు తహశీల్దారు కార్యాలయం, పోలీస్‌స్టేషన్, వెలుగు కార్యాలయం, జ్యోతిరావు పూలే పాఠశాల, ప్రాథమిక ఉపకేంద్రం తదితర ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లోనే కొనసాగు తున్నాయి. విషయాన్ని సంబందిత ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకొచ్చిన ఫలితం లేకపోయిందని విమర్శలు ఉన్నాయి. వెంటనే ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# 108 వాహనంలో మహిళ ప్రసవం

**-తల్లి,బిడ్డ క్షేమం**

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 08, (ప్రభాతవార్త)

108వాహనంలో మహిళ ప్రసవించిన సంఘటన శనివారం మండలకేంద్రంలో చోటుచేసుకుంది. 108సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పెద్దమంగ్యాతండాకు చెందిన ఆంగోతు అంజలికి ఉదయం ప్రసవనొప్పులు అధికవడంతో కుటుంబ సభ్యులు వెంటనే 108కు సమాచారం అందించారు. తండకు సిబ్బంది వెళ్లి ప్రసవ వేదన అనుభవిస్తున్న మహిళను వాహనంలో ఆసుపత్రికి తరలిస్తుండగా నొప్పులు అధికమయ్యాయి. 108ఈఎంటి ఉదయ్, ఫైలెట్ రమేష్ వాహనాన్ని మార్గమధ్యలో ఆపి చాకచక్యంగా వ్యవహరించి ప్రసవం చేశారు. ఆ మహిళ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లీ,బిడ్డను స్థానిక ఆసుపత్రికి తరలించారు. వాహనంలో ప్రసవం చేసి తల్లీబిడ్డను కాపాడిన 108సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకోవాలి

తొర్రూరు రూరల్, ఏప్రిల్08, (ప్రభాతవార్త)



పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమీషనర్ సింగారపు కుమార్ అన్నారు. శనివారం డివిజన్‌కేంద్రంలోని 1వ వార్డులోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను సందర్శించారు. భోజనశాలను క్షణంగా పరిశీలించి ఇంకా మెరుగైన భోజనం వవిద్యార్థులకు అందేలా చూడాలని సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తుందని పెర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కార్పోరేట్‌స్థాయి విద్య అందుతుందని విద్యార్థులు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోని విద్యలో రాణించాలని కోరారు. పాఠశాలలు ఏమైనా సమస్యలుంటే మున్సిపాలిటి దృష్టికి తీసుకరావాలని తగు సహకారం అందిస్తామని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఈ రంజిత్, శానిటరి ఇన్స్పెక్టర్ దేవేందర్, శ్రీకాంత్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 08, (ప్రభాతవార్త)



వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడుతాయని కాంగ్రెస్‌పార్టీ నాయకులు అన్నారు. శనివారం మండలంలోని గుర్తూరు గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో బస్‌షెల్టర్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎండాకాలంలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తుల సూచన మేరకు కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ ప్రజాసంక్షేమం కోసం నిత్యం పనిచేస్తుందని తెలిపారు. చలివేంద్రాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

తొర్రూరు వార్త

# పోస్టుమెన్ మృతి

**-పరామర్శించిన ఎంపిపి**

నెల్లికుదురు, ఏప్రిల్ 8, (ప్రభాతవార్త)



మండలంలోని మేచరాజుపెల్లి పోస్టుమెన్‌గా గత 25సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న బాదావత్ బాష (56) అనారోగ్యంతో వరంగల్ ఎంజిఎం అస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.కాగా విషయం తెలుసుకున్న స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవివవీన్‌రావు దంపతులు, పెద్దతండ సర్పంచ్ బాదావత్ పరమేశ్వర్ మృతుని భౌతికాయం పెద్దతండాకు చేరుకోగా వారు సందర్శించి పూలలమాలలు వేసి నివాళ్ళర్పించి,కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి,ఎల్లవేళల కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

దంతాలపల్లి, ఏప్రిల్ 08, (ప్రభాతవార్త)

నేడు మండలకేంద్రంలోని రైతువేదికలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఈ సమ్మేళనానికి డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డిఎస్‌రెడ్యానాయక్ హాజరవుతారని ఎంపిపి ఒల్లాద్రి మల్లారెడ్డి, జెడ్పివైస్‌చైర్మన్ నూకల వెంకటేశ్వరరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సంపెట రాముగౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

**- మాజీ ఎమ్మెల్యే విజయ్**

సుల్తానాబాద్, (ప్రభాతవార్త).



క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. మున్సిపల్ పరిధిలోని శాస్త్రీయ నగర్‌లో నియోజక వర్గ క్రికెట్ పోటీలు సుల్తానాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. శనివారం రోజు మండలంలోని గట్టెపల్లి, మున్సిపల్‌లోని దుబ్బపల్లికి ఫైనల్ పోటీలు జరుగగా, ఇందులో గట్టెపల్లి టీం మొదటి విజేతగా గెలుపొంది 20వేల నగదును గెలుపొందారు. రెండోవ బహుమతిగా సుల్తానాబాద్ దుబ్బపల్లి టీం 10వేల నగదును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, సత్యనారాయణ రెడ్డి, వేముల రామ్మూర్తి, మినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య, ప్రేమ్ సాగర్ రెడ్డి, రవీందర్, రాములు, దామోదర్ రావు, కుమార్ కిషోర్, రాజయ్య, రాజు తదితరులున్నారు.

# పేద విద్యార్థులకు ఎన్ఎఫ్‌హెచ్‌సిఎఫ్ చేయూత

గూడూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాలలోని పేద విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు, ఉన్నత చదువులు చదివేందుకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు తమ సంస్థ సిద్ధంగా ఉందని నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మోహన్ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో విద్య, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక రంగాల్లో పేద వర్గాలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఆ దిశగా వారిని చైతన్య పరచేందుకు తమ సంస్థను నెలకొల్పినట్లు తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత రంగాల్లో ఉన్న వ్యక్తులు సభ్యులుగా ఉన్న ఈ సంస్థ ద్వారా తాము ఎదిగి వచ్చిన గ్రామాలకు తమ వంతు సాయంగా తోడుగా నిలవనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా పేద విద్యార్థులకు ప్రభుత్వ విద్యా సంస్థలలో చేరేందుకు సాయపడి వారికి అందుకు అవసరమైన ఆర్థిక తోడ్పాటును అందించనున్నట్లు తెలిపారు. విద్యలో రాణించే విధంగా వారికి గైడ్ చేయడం, అవసరమున్న స్టడీ మెటీరియల్ అందజేయడం వంటి సహాయ చర్యలకు సంస్థ తోడ్పడుతుందన్నారు. గ్రామాలలో సేవాభావం గల యువకులు ముందుకొస్తే తమ సంస్థ వారిని విలేజ్ డెవలప్‌మెంట్ ఎగ్జిగ్యూటివ్స్‌గా వారిని గౌరవిస్తుందని, వీరి ద్వారా ఆయా గ్రామాలలో తమ సంస్థ సేవా కార్యక్రమాలను విస్తరింపజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థుల కెరీర్ గైడెన్స్, మోటివేషన్, సపోర్టు కోసం ప్రతి ఆదివారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు ఫౌండేషన్ ప్రతినిధులు అందుబాటులో ఉంటారని తెలిపారు. తమ సహాయం అవసరం ఉన్నవారు తమ సంస్థ మొబైల్ (8971085157)కు వాట్సాప్ ద్వారా రిక్వెస్ట్ పెట్టాలని తెలిపారు. గ్రామాలలో తమ వంతు



సాయమందించేందుకు ఉత్సాహంగా ఉన్నవారు తమ ఫౌండేషన్‌లో భాగస్వాములై సేవా కార్యక్రమాలను విస్తరించాలని మోహన్ కోరారు.

# కేసముద్రంలో సిపిఐ ఆందోళన




కేసముద్రం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

రాష్ట్ర విభజన హామీలను నెరవేర్చని ప్రధాని మోడీ హైదరాబాద్ పట్టణానికి రావడాన్ని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో శనివారం కేసముద్రం మండల కేంద్రంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసారు. ఆపార్టీ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, సహాయ కార్యదర్శి మంద భాస్కర్‌లు మాట్లాడుతూ రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందు పరచిన విధంగా బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయకుండా జాప్యం చేస్తు కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కూడా చేసిన వాగ్దానాలను బిజెపి ప్రభుత్వం విస్మరించిందన్నారు. అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కూడా సవరణ పేరుతో నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నదన్నారు. కార్మికులను బానిసలుగా మార్చుకునే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. సమాన్యులపై ధరల భారం మోపుతూ కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడి దారులకు భారీ రాయితీలు ప్రకటించడం దుర్మార్గమన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని బిజెపిని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జాతీయ కమిటి సభ్యుడు అశోక్‌స్టాలిన్, సాయిచరణ్, రాజేందర్, రవి, వెంకన్న పాల్గొన్నారు.

# అట్టహాసంగా కొనసాగిన రన్ ఫర్ జీసెస్




నల్లబెల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

శనివారం మండల కేంద్రంలోని రన్ ఫర్ జీసెస్ కార్యక్రమం అట్టహాసంగా కొనసాగింది. మండలంలోని ఆయా గ్రామాల చర్చిలకు సంబందించిన ఫాస్టర్లు స్థానిక సిఎస్ఐ చర్చి నుండి రన్ ఫర్ జీసెస్ కార్యక్రమాన్ని కొనసాగించారు. కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం జెండా ఊపి ప్రారంభించారు. సుమారు ఈ కార్యక్రమం సీఎస్ఐ చర్చి నుండి నల్లబెల్లి ఎక్స్ రోడ్డు వరకు రెండున్నర కిలో మీటర్లు కొనసాగగా సంబందిత ఫాస్టర్లు కార్యక్రమాన్ని ఉద్దేశించి జీసెస్ సూక్తులను ప్రవచనాలను తెలియజేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ర్యక్రమంలో స్తానిక క్రిస్టియన్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పార్టీ అధ్యక్షుడికి పరామర్శ



చెన్నారావుపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

మండలంలోని గ్రామ దర్మతండా బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బోడ భద్రును ఆ పార్టీ నాయకులు శనివారం పరామర్శించారు. ఇతని తండ్రి నందానాయక్ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తండాకు చేరుకొని బాదిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, జడ్పీటిసి పత్తినాయక్, సొసైటి చైర్మన్ మురహరి రవి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండి.రఫి, జున్నుతుల రాంరెడ్డి, జక్క అశోక్, గ్రామ పార్టీ అద్యక్షుడు బుర్ర సుదర్శన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బలగం సినిమాను చూసేందుకు పోటెత్తిని గ్రామస్తులు

### మండల కేంద్రంలో బలగం కోలాహలం



నల్లబెల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

కుటుంబంలో జరిగే సంఘటనలు, పరిస్థితులను బట్టి ఇటీవల నిర్మించిన బలగం సినిమా ప్రజల్లో బహుగా ప్రచారంలోకి ఎక్కింది. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని శనివారం సాయంత్రం సొసైటి డైరెక్టర్ బత్తిని మహేష్ తన సొంత ఖర్చులతో ఉచితంగా గ్రామస్తులకు బలగం సినిమాను చూపించే విధంగా భారీగా ఏర్పాట్లు చేశారు. దీంతో మండల కేంద్రం వాసులు తండోప తండాలుగా స్థానిక బస్టాండ్ కూడలికి చేరుకొని బలగం సినిమాను వీక్షించారు. దీంతో సాయంత్రం వేళ బలగం కోలాహలం అంబరాన్ని అంటే విధంగా అట్టహాసంగా జరిగింది. కొంత మంది గ్రామస్తులు బలగం సినిమాను వీక్షిస్తూ కన్నీటి పర్యాంతమయ్యారు. స్థానిక ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్‌తో పాటు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొని వీక్షించారు. అనంతరం బత్తిని మహేష్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## కేసముద్రంలో గౌడ సాంస్కృతిక కేంద్రం



కేసముద్రం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

కేసముద్రం మండల కేంద్రంలో గౌడ సాంస్కృతిక కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వానికి విన్నవించినట్లు మండల కౌండిన్య గౌడ సంక్షేమసంఘం ప్రతినిధులు తెలిపారు. ఈమేరకు స్థానిక రాజ్యసభ సభ్యుడు ఒద్దిరాజు రవిచంద్ర సహకారంతో రాష్ట్ర మంత్రులు గంగుల కమలాకర్, సత్యవతిరాథోడ్‌లను కలిసి వినతిపత్రాలు అందజేసినట్లు వారు తెలిపారు. దీనిపై మంత్రులు, ఎంపి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. మంత్రులను కలిసిన వారిలో సంఘ ప్రతినిధులు చిర్ర యాకాంతం, చీకటి వెంకట్రామనర్సయ్య, ఊటుకూరి అశోక్, వేముల రాజేష్, కన్న యాకయ్య, రడం వెంకన్న, మోడెం వెంకటేశ్వర్లు, చింతనూరి వెంకన్న, బండారు దయాకర్ తదితరులు ఉన్నారు.

## ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్ల పంపిణి

కేసముద్రం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త



పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని కేసముద్రం స్టేషన్‌కు చెందిన నిరుపేద ముస్లిం కుటుంబాల వారికి సిఐడి ఎస్ఐ ఖాజీ హాఫీజున్నీసాబేగం, అబ్దుల్ హమీద్ దంపతులు తమ తండ్రి ఖాజమొహినుద్దీన్ స్మారకార్థం రంజాన్ పండుగ వస్తు సామాగ్రిని అందజేసారు. బియ్యంతో పాటు ఏడు రకాల నిత్యావసర సరుకులతో (రూ.650 విలువ గల) ఉన్న కిట్లను శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 45 ముస్లిం కుటుంబాలకు అందజేసారు. పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ముస్లిం కుటుంబాలన్నీ ఆనందంగా జరుపుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో అశామ్, మున్వర్, షబీర్, నవాజ్, జమిలీ, పర్వీన్, నజ్మా, సకీనాబేగం, సఫియా పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాల వద్ద కొనసాగుతున్న భద్రత



చెన్నారావుపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రత కొనసాగుతుంది. ఇటీవలే పలు చోట్ల తెలుగుతో పాటు హింది పేపర్‌లు లీక్ కాగా బాధ్యులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ క్రమంలో ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవిన్యూ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు చేపట్టారు. ఇందులో భాగంగానే చెన్నారావుపేట, అమీనాబాద్‌లో పరీక్షా కేంద్రాల్లో తహసీల్దార్ బన్సీలాల్, ఎస్ఐ మహేందర్‌లతో గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ముఖ్యంగా చెన్నారావుపేటలో గతంలో ఎన్నడు లేని విధంగా కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతున్నాయి. రహదారులను మూత వేశారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష కొనసాగాలని వారు పేర్కొన్నారు.

# బీజేపీ హఠావో సింగరేణి బచావో






## మాట మార్చిన ప్రధాని మోడీ
## విభజన హామీలను విస్మరించిన బీజేపీ ప్రభుత్వం
## సింగరేణి ప్రవేటీకరణను అడ్డుకుంటాం
## సంస్థ పరిరక్షణ కోసం పోరాడుతాం
## సింగరేణి ప్రవేటీకరణ వ్యతిరేకంగా మహాధర్నా

**భూపాలపల్లి, ఎప్రిల్08, ప్రభాతవార్త**

నాడు రామగుండంలో సింగరేణి సంస్థను ప్రవేటీకరణ చేయమని ప్రకటించిన ప్రధానమంత్రి మోడీ నేడు తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు బ్లాకులను బహిరంగ వేలం వేసేందుకు కుట్ర చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్ ఆరోపించారు. సింగరేణి గనుల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మహాధర్నా కార్యక్రమం బిఆర్ఎస్ ఆద్వర్యంలో చేపట్టారు. మహాధర్నాకు సింగరేణి కార్మికులు, బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంకు బిఆర్ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి అద్యక్షత వహించగా సింగరేణి జంగ్ సైరన్ మహాధర్నా కార్యక్రమంకు ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్‌లు ముఖ్య అతిధులుగా హాజరు కాగా వరంగల్ పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్, మాలోత్ కవిత, ఎంఎల్ఎలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఆరూరి రమేష్, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, శంకర్‌నాయక్, నన్నపునేని నరేందర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మదు, పాగాల సంపత్, బిందు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ దేశంలో లాభాలతో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను బడా పెట్టుబడిదారులకు అప్పనంగా కట్టబెట్టడం కోసం మోడీ ప్రభుత్వం బహిరంగ వేలంలో అమ్మకాలకు పెడుతుందని ఆరోపించారు. ప్రభుత్వరంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు అప్పగించటం కోసం మోడీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని వెల్లడించారు. విభజన చట్టం ప్రకారం అనేక హామీలను అమలు చేయాల్సిన కేంద్రం తెలంగాణ రాష్ట్రంకు నిధులు, ప్రాజెక్టులు రాకుండా అడ్డుకుంటుందని, తెలంగాణపై సవతితల్లి ప్రేమ చూపుతుందని ఆరోపించారు. రామగుండం పర్యటన సమయంలో ప్రధానమంత్రి మోడిని బిఆర్ఎస్‌కు చెందిన ఎంపిలు కలసి సింగరేణి ప్రవేటీకరణ విషయంను ప్రస్తావించగా అటువంటి ఉద్దేశ్యం కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం లేదని స్పష్టం చేసి తాజాగా సింగరేణికి చెందిన బ్లాకులను బహిరంగ వేలం వేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఇందులో భాగంగా శనివారం తెలంగాణ పర్యటనకు వస్తున్న మోడీ రాకను నిరసిస్తూ మహాధర్నా కార్యక్రమంను చేపట్టడం జరిగిందని అన్నారు. తెలంగాణలో ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని పలుమార్లు మోడీని కోరగా గుజరాత్‌లో మాత్రం ప్రాజెక్టులను నిర్మిస్తూ తెలంగాణకు మాత్రం మొండి చేయి చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధి పట్ల మోడీకి చిత్తశుద్ది లేదని, 8 ఏళ్ల పాలనలో నిధులు, ప్రాజెక్టుల విషయంలో కోత విధిస్తున్నారని అన్నారు. తెలంగాణలోని సహజ వనరులను గుత్తేదారులకు అప్పగించటం కోసం మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని, తెలంగాణకు కొంగు బంగారం అయిన సింగరేణి సంస్థ మనుగడకు, పరిరక్షణ కోసం బిఆర్ఎస్ ఎంతటి పోరాటాలకైన సిద్దంగా ఉందని వెల్లడించారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమం కోసం సీఎం కేసిఆర్ అనేక పథకాలను అమలు చేస్తుంటే చూసి ఓర్వలేక కేంద్రం సింగరేణిని ప్రవేటీకరణ చేయాలని ప్రయత్నాలు చేస్తుందని, సింగరేణి సంస్థను కాపాడుకోవటం కోసం బిఆర్ఎస్ ముందుండి పోరాటం చేస్తుందని అన్నారు. సింగరేణి పరిరక్షణ కోసం రానున్న రోజులలో దశల వారీ పోరాటాలు చేపట్టి రక్షించుకుంటామని మంత్రులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాటారం జడ్పీటీసీ వంగాల నారాయణరెడ్డి, జిఎంఆర్ఎం ట్రస్ట్ సెక్రటరి జనరల్ గండ్ర గౌతమ్‌రెడ్డి, భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, టీబీజీకేఎస్ నాయకులు ఏబూసి ఆగయ్య, రత్నం సమ్మిరెడ్డి, బడితెల సమ్మయ్య, చల్ల జక్కిరెడ్డి, సదానందం, శంకర్‌రెడ్డి, గౌరిపతిశర్మ, తుమ్మేటి రఘోత్తంరెడ్డి, బత్తిని వెంకటేశ్వర్లు, గడిపె చక్రపాణి, రాజిరెడ్డి, మెత్కుపల్లి సమ్మిరెడ్డి, మిరుపాల నర్సింగరావు, రత్నం అవినాష్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్‌లు, ప్రజాప్రతినిధులు, టీబీజీకేఎస్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. బిఆర్ఎస్ చేపట్టిన కార్యక్రమంకు సీపీఐ, సీపీఎం నాయకులు క్యాతరాజు సతీష్, సోతుకు ప్రవీణ్, కుడుదుల వెంకటేష్, బందు సాయిలు, కంపేటి రాజయ్య తదితరులు మద్దతు పలికారు.





# పదవతరగతి పరీక్షా కేంద్రాన్ని సంధర్శించిన సిపి



**ఐనవోలు ప్రభాతవార్త ఎప్రిల్ 8:**

మండలంలోని పున్నేలు ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి పరీక్షా కేంద్రాన్ని శనివారం వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి.రంగనాథ్ సంధర్శించారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు తీసుకుంటున్న చర్యల్లో బాగంగా స్థానిక పోలీసులతో కలిసి ప్రత్యేక బంధోబస్తుపై అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు పూర్తిగా అయిపోయే వరకు పోలీసులు ఇన్విజిలేటర్లు విధ్యాదికారులు అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సంబందిత అదికారులను అదేశించారు. ఈ తనిఖీల్లో పోలీస్ కమీషనర్‌తో పాటు ట్రైనీ ఐపిఎస్ అంకిత్ కుమార్, ఎస్సై గుగులోతు వెంకన్న, ఎంపిడివో వెంకటరమణ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమాల స్ఫూర్తి ప్రధాత కామ్రేడ్ జార్జిరెడ్డి

## జార్జిరెడ్డి 51వ వర్ధంతి సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ




**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**

పీడీఎస్‌యు వ్యవస్థాపకులు, ఉస్మానియా అరుణతార విద్యార్థి ఉద్యమాల స్ఫూర్తి ప్రధాత కామ్రేడ్ జార్జిరెడ్డి 51వ వర్ధంతి సభలను ఈనెల 13, 14న అన్ని విద్యాసంస్థలలో, గ్రామాలలో విస్తృతంగా నిర్వహించాలని పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.నరసింహారావు తెలిపారు. శనివారం కేయూలోని న్యూ పీజీ హాస్టల్ ముందు జార్జిరెడ్డి 51వ వర్ధంతి సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం నరినసంహారావు మాట్లాడుతూ 1970దశకంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యూక్లియర్ ఫిజిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన కామ్రేడ్ జార్జిరెడ్డి దళిత గిరిజన బడుగు బలహీన గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఐక్యంచేసి నాటి క్యాంపస్ అన్యాయాలపై హిందూ మతోన్మాద మూకల ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ అగ్రవర్ణ దురహంకార అరాచకాలకు బ్రాహ్మణీయ భావజాలానికి వ్యతిరేకంగా పోరాడిన ప్రగతిశీల విప్లవ విద్యార్థి జార్జిరెడ్డి అని గుర్తుచేశారు. రాష్ట్రంలో విద్యార్థి లోకం దేశంలో పేట్రేగిపోతున్న ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా విశ్వవిద్యాలయాల పరిరక్షణ, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా శాస్త్రీయ విద్యాసాధన కోసం జార్జిరెడ్డి స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీడీఎస్‌యు నాయకులు ప్రవీణ్, అరుణ్, రాకేష్, గణేష్, పవన్, నవనందు, సురేష్, భుజంగం, నరేష్, రాజు, స్వామి, నాగరాజు, సాగర్, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

# వరస దొంగతనాలతో ఆందోళన

## తాళం వేసిన ఇళ్లే టార్గెట్‌గా చోరీలు..
## గస్తీ పెంచేందుకు పోలీసుల యత్నం

**గూడూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఇటీవల చోటు చేసుకుంటున్న వరస దొంగతనాలు పట్టణ వాసులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. జరిగిన చోరీల్లో ఎక్కువ శాతం పట్టపగలే జరగడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ప్రధానంగా తాళాలు వేసి ఉన్న ఇళ్లనే టార్గెట్ చేస్తూ దొంగలు చోరీలకు పాల్పడుతున్న సంఘటనలు పట్టణ వాసులను భయపెడుతున్నాయి. ఉపాధి కోసం కూలీ పనులు, చిరు వ్యాపారాలకు వెళ్లే వారు, ఊరి ప్రయాణాలకు వెళ్లే వారు ధైర్యంగా వెళ్లలేని పరిస్థితులు ప్రస్తుతం పట్టణంలో చోటు చేసుకొని ఉన్నాయి. ఇప్పటి వరకు జరిగిన చోరీల్లో ఎక్కువశాతం గుడి బజారులోని ఇళ్లల్లో జరిగాయి. అదికూడా తాళాలు వేసి ఉన్న ఇళ్లల్లోకి చొరబడిన దొంగలు చేతికి దొరికిన నగదు, బంగారు, వెండి ఆభరణాలతో ఉడాయిస్తునా న్నరు. మిగతా ఇళ్లవారు వీధుల్లో తిరుగుతూ పనులు చేసుకుంటుండగానే వారికి ఎలాంటి అనుమానం రాకుండా దొంగలు తమ పని పూర్తి చేసుకొని పోతుండగా ఆ తర్వాత చోరీ జరిగినట్లు తెలుసుకొని వీధివాసులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఏమాత్రం భయం, బెరుకు లేకుండా ద్విచక్రవాహనంపై తిరుగుతూ దొంగలు ఇళ్లలో చొరబడుతున్నట్లు తెలుస్తున్నది. గడచిన రెండు మాసాలుగా చోటు చేసుకుంటున్న వరస దొంగతనాలపై పోలీసులు కూడా సీరియస్‌గా ధృష్టి సారిస్తున్నట్లు తెలుస్తున్నది. చోరి సంఘటన జరిగిన వెంటనే స్థానిక పోలీసులు క్లూస్ టీం, వేలిముద్రల విభాగం వారిని పిలిపించి ఆధారాలు సేకరించే ప్రయత్నం చేస్తున్నారు. దొంగతనాలు జరిగిన ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న సిసిటివిల పుటేజీలను కూడా పరిశీలిస్తూ చోరీలకు పాల్పడే వారిని గుర్తించే ప్రయత్నం చేస్తున్నప్పటికీ రికార్డయిన దృశ్యాలు పోలీసులకు అంతగా ఉపయోగపడే విధంగా ఉండడం లేదని తెలుసు న్నది. దీంతో వరస దొంగతనాల సంఘటనలు పోలీసులకు కూడా సవాల్‌గా మారాయి. నెల రోజుల క్రితం రెండు ఇళ్లల్లో పట్టపగలే దొంగలు రాడ్లతో తాళాలు పగులగొట్టి ఇళ్లల్లోకి చొరబడ్డారు. ఆ తర్వాత ఇటీవల ఓరోజు అర్ధరాత్రి వేళ ప్రధాన రహదారిపై బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ఓ సైకిల్ షాపులోకి చొరబడ్డ దొంగలు నగదును అపహరించుకుపోయారు. ఈ చోరీ సంఘటనలను ఛేదించే దిశగా పోలీసులు తమ ప్రయత్నాలు కొనసాగిస్తుండగానే రెండు రోజుల క్రితం పట్టణంలోని గుడివాడ ప్రాంతంలోనే తిరిగి పట్టపగలే ఓ పండ్లదుకాణం యజమాని ఇంట్లో చొరబడిన దొంగలు నగదు, వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లారు. ఈ సంఘటన పట్టణ వాసులను ఉలికిపాటుకు గురిచేయగా పోలీసులను కూడా విస్మయానికి గురి చేసింది. ఈ సంఘటన తర్వాత చోరీల వ వ్యవహారంపై దర్యాప్తును వేగవంతం చేసే దిశగా అవసరమైన చర్యలకు ఉప క్రమించినట్లు తెలుస్తున్నది. ఏది ఏమైనా పట్టణ వాసులను భయాందోళనలకు గురి చేస్తున్న వరస దొంగతనాలపై పోలీసులు ప్రత్యేక ధృష్టి సారించి ప్రజలకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉంది.

### దర్యాప్తు వేగవంతం చేస్తున్నాం: సిఐ యాసిన్

గూడూరులో ఇటీవల చోటు చేసుకున్న వరస దొంగతనాల సంఘటనలపై తమ దర్యాప్తును వేగవంతం చేసు న్నట్లు గూడూరు సిఐ యాసిన్ 'ప్రభాతవార్త' కు తెలిపారు. చోరీలకు పాల్పడుతున్నది స్థానికులా...బయటి వారా అన్నదానిపై తమకు అందుబాటులో ఉన్న ఆధారాలతో ఆరా తీస్తున్నామనా న్నరు. నేరస్తులు ప్రొఫెషనల్స్ మాత్రం అయి ఉండరన్న అనుమానాన్ని ఆయన ఈ సందర్భంగా వ్యక్తం చేసారు. చోరీలు జరిగిన చోట సేకరించిన వేలిముద్రల ఆధారంగా కూడా తమ దర్యాప్తును కొనసాగిస్తున్నామన్నారు. పట్టణంలో ఐడి పార్టీలను అప్రమత్తం చేయడంతో పాటు పెట్రోలింగ్‌లను పెంచుతామని, ఈ దిశగా ఎస్ఐలకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తున్నామని, పట్టణవాసులు భయపడాల్సిన పని లేదని అన్నారు.